Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | 23 శనివారం నవంబర్ 2024 | సంపుటి :2 | సంచిక: 61 | హైదరాబాద్ | పేజీలు: 8 | రూ.3/-




## గల్లీలో ఒక నీతి! ఢిల్లీలో మరో నీతి?

● కాంగ్రెస్‌ది డబుల్ స్టాండర్డ్ ● అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ సమర్థిస్తున్నారా? ● తెలంగాణలో చేసుకున్న ఒప్పందాలకు మద్దతిస్తున్నారా? ● దానికి దేశవ్యాప్తంగా ఒక్కటే విధానం ఉండాలి కదా? ● కాంగ్రెస్ పార్టీది గల్లీలో ఒక నీతి! ఢిల్లీలో మరో నీతి? ● రూ.100 కోట్లు అదానీ నుంచి విరాళం తీసుకుంది ● రాహుల్ ను సూటిగా ప్రశ్నించిన కేటీఆర్



2

## భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు

# గొప్పవి

### వాటిని మరింతగా పటిష్టం చేసుకోవాలి

### లోక్‌మంథన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పిలుపు

### రెండురోజుల పర్యటన ముగించుకుని ఢిల్లీకి ప్రయాణం



హైదరాబాద్,నవంబర్22(తెలంగాణ వీణ):

భారతీయ సంస్కృతి, ఆచారాలను నిరంతరం పటిష్ఠం చేయాల్సి ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పారామంలో లోక్‌మంథన్ ప్రధాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశ ప్రజల్లో సాంస్కృతిక, స్వాభిమాన్ భావన నెలకొల్పాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రాలను బలోపేతం చేసే దిశగా లోక్ మంథన్ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. '2018లో రాంచీలో లోక్‌మంథన్ కార్యక్రమంలో పాల్గొన్నా. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పటిష్టానికి ఈ ప్రయత్నం గొప్పది. ఇందులో పాల్గొంటున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నా. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంస్కృతిలో భాగం. ఇది ఇంద్రధనస్సులోని సౌందర్యాన్ని సూచిస్తుంది' అని ద్రౌపదీ ముర్ము అన్నారు.

05

# డిసెంబర్ 15,16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు

## తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,నవంబర్22(తెలంగాణ వీణ):

తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణలో 783 గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ కోసం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైంది. డిసెంబర్ 9వ తేదీ నుంచి హాల్ టిక్కెట్‌లో కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. డిసెంబర్ 15,16 తేదీల్లో పరీక్షల్ని నిర్వహిస్తారు.తెలంగాణ గ్రూప్-2 రాత పరీక్షల షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ 9వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ మేరకు పరీక్షల టైం టేబుల్ టీజీపీఎస్సీ విడుదల చేసింది.తెలంగాణలో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి డిసెంబరు 15, 16 తేదీల్లో రాత పరీక్షలు జరుగుతాయని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. గ్రూప్ 2 హాల్ టికెట్లు డిసెంబరు 9 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయనికమిషన్ పేర్కొంది. తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల టైంటేబుల్, సూచనలతో కూడిన వివరాలను వెబ్‌సైట్‌లో విడుదల చేశారు. ప్రతి పేపరులో 150 ప్రశ్నలుంటాయి. 150 మార్కులకు పరీక్ష జరుగుతుంది.

## గ్యారెంటీలు అమలు చేయనందుకు

# ముక్కు నేలకు రాయి



- ▶▶ రేవంత్ రెడ్డి తలకాయ లేని ముఖ్యమంత్రి
- ▶▶ అబద్దాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటైనది
- ▶▶ తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్, రేవంత్ క్షమాపణ చెప్పాలి
- ▶▶ మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలంటున్న రైతులు
- ▶▶ రైతులందరూ కళ్లల్లో నీళ్లు పెట్టుకుని బాధపడుతున్నారు
- ▶▶ మార్పు మార్పు అని ఊదరగొట్టింది కాంగ్రెస్ పార్టీ
- ▶▶ ఏం మార్పు వచ్చింది? .. అన్ని పథకాలు బంద్
- ▶▶ మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు

02

హైదరాబాద్,నవంబర్22(తెలంగాణ వీణ):

హైదరాబాద్‌కు మూడు దిక్కుల సముద్రం ఉందని చెప్పిన తలకాయ లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడడం.. అబద్దాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటు అయిపోయిందని మండిపడ్డారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. గ్యారెంటీలు అమలు చేయనందుకు ముక్కు నేలకు రాసి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి. కరోనా కష్టకాలంలో కూడా మంత్రుల ఎమ్మెల్యేల జీతాలు బందు పెట్టి రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం. రూ. 15000 రైతుబంధు ఇస్తామని చెప్పి ఉన్న రూ. 10000 కూడా ఎగ్గొట్టిండు రేవంత్ రెడ్డి. ఇది ఏంటి అని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం. ప్రతిపక్షాల గొంతు నొక్కడం వంటివి చేస్తున్నాడు. ఇగురం లేనోడు వ్యవసాయం చేస్తే వడ్లు వాగులో గడ్డి గాళ్ళలో కొట్టుకుపోయింది అంట. ఈ రేవంత్ రెడ్డి పాలన ఇట్లనే ఉన్నది. అందుకే నువ్వు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. అదానీ గురించి ఢిల్లీ కాంగ్రెస్ ఒక మాట గల్లీ కాంగ్రెస్ ఒక్క మాట. రాహుల్ గాంధీ ఏమో అదానీని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాడు.

## 7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాల్లో

# కార్నివాల్

- ☐ గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు
- ☐ ప్రజా పాలన విజయోత్సవాల్లో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం
- ☐ అధికారులతో సమీక్షలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్,నవంబర్22(తెలంగాణ వీణ):

ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా పాలన విజయోత్సవాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని సూచించింది. అన్ని శాఖల అధికారులు ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు జరపాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా నెల 30న మహబూబ్ నగర్‌లో రైతు దినోత్సవం సభడిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో కన్నుల పండగగా కార్నివాల్, లేజర్ షో, పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంకల్పించారు. పండుగ వాతావరణంలో ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహించనున్నారు. రాష్ట్రస్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పలు సూచనలు చేశారు. మావేశానికి మంత్రులు ఉత్త మ్ , పొంగులేటి, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా, ఈ సంవత్సర కాలంలో చేపట్టిన విప్లవాత్మక పథకాల అమలు, కార్యక్రమాలను రాష్ట్రంలోని ప్రతి గడప గడపకు చెర వేసేలా విస్తృత స్థాయిలో కార్యక్రమాలను చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం నేడు సాయంత్రం సచివాలయంలో సమావేశమైంది. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ- సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వివిధ శాఖల కార్యదర్శులు, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



2

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## రేవంత్ వర్సెస్ కేటీఆర్ చుట్టూ తెలంగాణ రాజకీయం



తెలంగాణ రాజకీయం గత కొద్దిరోజులుగా రేవంత్ వర్సెస్ కేటీఆర్‌గా నడుస్తోంది. ఓవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, అసమర్థ పాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తుంటే.. అధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా సీఎం రేవంత్‌కు పాలన చేతకావడంలేదని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ టార్గెట్ చేయగా.. కేటీఆర్‌ను కాంగ్రెస్ టార్గెట్ చేస్తోంది. రెండు పార్టీల కంటే ఇద్దరు వ్యక్తుల మధ్య వార్‌గా తెలంగాణ రాజకీయాల్లో గత కొద్దిరోజులుగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఊచలు లెక్కపెట్టాల్సి వస్తోందంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. భారత రాష్ట్ర సమితి రాజకీయ వ్యూహం పక్కా ప్లాన్ ప్రకారం వెళ్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కన్నా రేవంత్ రెడ్డినే ఎక్కువ టార్గెట్ చేస్తోంది. ఒక్కో సారి కాంగ్రెస్ పార్టీని రేవంత్ నాశనం చేస్తున్నారని రాహుల్ కు చెబుతున్నారు కేటీఆర్. గాంధీభవన్ లో గాడ్సే అని.. గాడ్సే శిష్యుడు రేవంత్ అని తాజాగా కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని ప్రత్యేకంగా బలహీనం చేయాల్సిన పని లేదు..రేవంత్ ను బలహీనం చేస్తే చాలని బీఆర్ఎస్ భావిస్తోంది. హైకమాండ్ వద్ద రేవంత్ పలుకుబడి తగ్గించగలిగితే..ఆయన పనై పోయినట్లేనని తమ పని సులువు అవుతుందని అనుకుంటున్నారు. కేసీఆర్‌కు ఎదురు లేదు అనుకున్న రోజుల్లో.. ఆయనకు పోటీగా ఉన్న నేత దరిదాపుల్లో లేరు. అయితే కింది స్థాయి నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి పదేళ్లలోనే సీన్ మార్చేశారు. కేసీఆర్ కు తానే ధీటైన నేత అని నిరూపించారు. దీంతో ప్రజలు ఆయన వైపు మొగ్గారు. కేసీఆర్ ని గద్దె దించి సీఎం పీఠం ఆయన ఎక్కారు. ఒక వేళ రేవంత్ కాకపోతే కాంగ్రెస్ పార్టీలో కేసీఆర్ కు ధీటైన నేత ఎవరూ లేరన్న అభిప్రాయం ఉండేది. 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడానికి అదే కారణమని 2023లో గెలవడానికి కేసీఆర్ ధీటైన నాయకత్వం ఉండటమే కారణమని రాజకీయ విశ్లేషకులు చెబుతారు. రేవంత్ రెడ్డి ఇంకా యాభైల్లోనే ఉన్న నాయకుడు. ఆయన ఇప్పుడు సీఎంగా స్థిరపడిపోతే తెలంగాణలో ఆయనకు మించిన లీడర్ ఉండరు. ఈ విషయం రాజకీయాల్లో పండిపోయిన బీఆర్ఎస్ అధినేతకు తెలియనిది కాదు. ప్రస్తుతానికి రేవంత్ కు ఉన్న పవర్ హైకమాండ్ వద్ద ఉన్న పలుకుబడితో ముడిపడి ఉంది. ఆయనను హైకమాండ్ వద్ద బలహీనపరిస్తే ఆటోమేటిక్ గా తెలంగాణలోనూ బలహీనమవుతారని అప్పుడు కాంగ్రెస్ కూ దిక్కుండదని బీఆర్ఎస్ పెద్దలు ఆలోచిస్తున్నారు. అందుకే ఏకపక్షంగా రేవంత్ కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నారు. ఆయనతో పాటు కొడంగల్ నియోజకవర్గాన్ని సోదరుని తరపున చూసుకుంటున్న రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డిపైనా ఆరోపణలు చేస్తున్నారు. ఆయన కుటుంబసభ్యులపై పదే పదే ఆరోపణలు చేస్తున్నారు. విషయం ఉన్నా లేకపోయినా దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదులు చేసి ఏదో జరుగుతోందన్న అభిప్రాయం కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ వ్యూహం రేవంత్ రెడ్డి కి అర్థమై ఉంటుంది. కాంగ్రెస్ పార్టీని కాదని తనను టార్గెట్ చేస్తున్నారని.. తన కుటుంబాన్ని టార్గెట్ చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీని దెబ్బకొట్టాలని అనుకుంటున్నారని ఆయనకు సులువుగానే అర్థమైపోయి ఉంటుంది. అందుకే విజయోత్సవ సభల్లో రేవంత్ కేసీఆర్ పై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. తాను బీఆర్ఎస్ ను తొక్కకుంటూ వచ్చానని మరోసారి మొలకెత్త నీయనని హెచ్చరికలు జారీ చేశారు. అంటే.. తెలంగాణ రాజకీయం రేవంత్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా మారడం స్పష్టమైంది. ఐతే, బీఆర్ఎస్‌కు అర్థంకాని విషయం ఏమిటంటే..ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానం మునపటిలా బలంగా లేదు. పైగా, రేవంత్‌ని దించేస్తే. ఆ స్థాయి ప్రజాకర్షణ కలిగిన నేత ఎవరు? ఈ ప్రశ్నకు కాంగ్రెస్ అధిష్టానం దగ్గర సమాధానం లేదు..అదే రేవంత్ బలం..బీఆర్ఎస్‌కు ఇప్పటికే ఈ విషయం అర్థం కావాలి.

మొదటి పేజీ తరువాయి

# గ్యారెంటీలు అమలు చేయనందుకు ముక్కు నేలకు రాయి

అదానీ నుండి రూ. 100 కోట్ల చెక్కు తీసుకున్న రేవంత్ రెడ్డిని ఏం చేయాలో రాహుల్ గాంధీ చెప్పాలి. అంతర్గత ఒప్పందాలతో కాంగ్రెస్ పార్టీ డ్రామాలు చేస్తున్నది. కేసీఆర్ ఉన్నప్పుడు అదానీ అనేవాడు తెలంగాణకు రాగలిగాడా? ఒక రూపాయి అయినా తెలంగాణలో పెట్టుబడి పెట్టగలిగాడా? అవినీతి ఆరోపణలతో అమెరికాలో అదానీని అరెస్టు చేయాలని చూస్తున్నారు. అలాంటి అదానీతో లోపాయికారీ ఒప్పందం చేసుకుంది రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఖమ్మం మార్కెట్ యార్డులో వెళ్ళినప్పుడు రైతులందరూ కళ్ళల్లో నీళు పెట్టుకుని బాధపడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. మళ్లీ కేసీఆర్ సార్ ప్రభుత్వమే రావాలి అని ఖమ్మం రైతులు చెప్తున్నారని ఆయన పేర్కొన్నారు. మార్పు మార్పు అని ఊదరగొట్టింది కాంగ్రెస్ పార్టీ. ఏం మార్పు వచ్చింది? రైతుబంధు, బతుకమ్మ చీరలు, గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్, కేసీఆర్ కిట్, దళిత బంధు, గొర్రె పిల్లల పంపిణీ, బీసీ బంధు.. ఇలా అన్నీ బంద్ అయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటి హామీ మహిళలకు రూ. 2500 ఇస్తామని గ్యారెంటీ ఇచ్చారు. భట్టి విక్రమార్క ఇంటింటికి బాండ్ పేపర్ మీద రాసి హామీ ఇచ్చాడు. ఒక్కొక్క మహిళకు రూ. 27500 కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడింది ఈ 11 నెలల్లో. మహిళల ఓట్లు దండుకొని మోసం చేశారు. కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అని మోసం చేశారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా అమలు చేశారు. కళ్యాణ లక్ష్మి ఎన్నికల్లో హామీ ఇవ్వకుండా అమలు చేసి చూపించాడు కేసీఆర్. లక్ష రూపాయలు ఆడబిడ్డ పెళ్లికి అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. గత 11 నెలల్లో తెలంగాణలో 6 లక్షల పెళ్లిళ్లు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఆరు లక్షల తులాల బంగారం బాకీ పడింది. బస్సు తప్ప అంత తుస్సే. బస్సు సర్వీసులు తగ్గించి ఆడబిడ్డలను ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు మండిపడ్డారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని దేవుని మీద ఒట్టు పెట్టి మోసం చేసిండు రేవంత్ రెడ్డి. ఏ ముఖ్యమంత్రి అయినా దేవుడి మీద ఒట్టు పెట్టి మాట తప్పుతారా? పాలకులు పాపం చేస్తే ప్రజలకు నష్టం జరుగుతుందని అయ్యగారు చెప్తే నేను దేవాలయాలకు వెళ్ళాను. రేవంత్ రెడ్డి పంద్రాగస్టులోపు రుణమాఫీ చేస్తానని ఒట్టు పెట్టి మోసం చేశాడని పాపపరిహారం చేశాను. అయితే తిట్లు లేదంటే దేవుని మీద ఒట్లు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఒక రైతుకైనా సన్నరకం వడ్లకు బోనస్ వచ్చిందా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అడిగారు. సకాలంలో మిల్లులు అనుసంధానం చేయకపోవడం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, గన్నీ బ్యాగులు ఇవ్వకపోవడం వల్ల ధాన్యం దళారుల పాలైందని హరీశ్‌రావు తెలిపారు. శంకర్, రమాదేవి అనే రైతులు 8 ఎకరాల్లో పత్తి పండిస్తే, కనీసం 5 క్వింటాళ్ల పంట కూడా రాలేదని, వచ్చిన దానికి కూడా మద్దతు ధర ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2021లో రూ.11,000కు పత్తి కొనుగోలు చేయడం జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు సగానికి సగం పత్తి ధర పడిపోయింది? ఇది దళారుల దోపిడీ వల్లే. రూ.7,520 మద్దతు ధరను పత్తి రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.రైతులకు కనీసం రూ.500 బోనస్ ఇవ్వాలని కూడా డిమాండ్ చేస్తున్నాం. దళారులు రూ.6,500కు పత్తి కొనుగోలు చేసి, సీసీఐ కేంద్రాలకు రూ.7,500కు అమ్ముతున్నారు. మిర్చి రైతులను కూడా ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసింది. గత సంవత్సరం రూ.23,000 మద్దతు ధర వస్తే, ఈసారి రూ.13,000 కూడా రావడం లేదు. మాయమాటలు చెప్పి రైతులను నట్టేట ముంచడం మంచిది కాదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు మండిపడ్డారు. రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారు. రూ.15,000 రైతు భరోసాను ఇవ్వమని మోసం చేశారు. రూ.15,000 కౌలు రైతులకు ఇస్తామని మోసం చేశారు. రూ.12,000 రైతు కూలీలకు ఇస్తామని మోసం చేశారు. రూ.500 బోనస్ ఇస్తామని కూడా మోసం చేశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా, ప్రజా సమస్యలు పట్టించుకునే పరిస్థితిలో లేరు. ఒకరిపై ఒకరు పైచేయి కోసం పాకులాడడమే తప్ప, ప్రజా సమస్యల కోసం పనిచేయడం లేదు. 4 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరగం వడ్లు ఖమ్మం జిల్లాలో పండితే, ఇప్పటివరకు 19 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని హరీశ్‌రావు తెలిపారు.ముఖ్యమంత్రి మద్యం అమ్మకాలపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు, కానీ పత్తి వరి కొనుగోళ్లపై సమీక్ష చేయడం లేదు. మద్దతు ధరకు ధాన్యం కొనకపోతే, ఎవరికి మెమోలు జారీ చేయడం లేదు. తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా చేయాలని ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారేమో. ఈరోజు పత్తి రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా అన్ని రకాల పంటలకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. పత్తిని రూ.7,500కు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు తెలిపారు.

# గల్లీలో ఒక నీతి! ఢిల్లీలో మరో నీతి?

హైదరాబాద్,నవంబర్22(తెలంగాణ వీణ):

తెలంగాణలో అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ గాంధీ సమర్థిస్తున్నారా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ప్రతి రోజు అదానీని విమర్శించే రాహుల్ గాంధీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలకు మద్దతిస్తున్నారా? చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంపై కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. పారిశ్రామికవేత్తలు ఎవరూ ఊరికే విరాళాలు ఇవ్వరని మహారాష్ట్ర ఎన్నికల సభల్లో రాహుల్ గాంధీ చెప్పారు. “నీకిది, నాకది” అని ఏదో పెద్దదే ఆశించి ఇస్తారని అన్నారు. మరీ ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.100 కోట్లు అదానీ నుంచి విరాళం తీసుకుంది. రాహుల్ గాంధీకి తెలిసి తీసుకున్నారా? లేక తెలియకుండా తీసుకున్నారా? కాంగ్రెస్ జాతీయ పార్టీ. దానికి దేశవ్యాప్తంగా ఒక్కటే విధానం ఉండాలి కదా? కానీ ఢిల్లీలో అదానీ మంచివాడు కాదు%ొ% గల్లీలో మాత్రం అదానీ మంచోడు. కాంగ్రెస్ పార్టీది గల్లీలో ఒక నీతి%ొ% ఢిల్లీలో మరో నీతి? బీజేపీది డబుల్ ఇంజిన్ అంటున్నారు. మరి కాంగ్రెస్‌ది డబుల్ స్టాండర్డ్స్? కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు.అదానీ వ్యవహారంలో కాంగ్రెస్ వాళ్లు గుడ్ అదానీ, బ్యాడ్ అదానీ అనే విధానం పాటిస్తున్నారు. వాళ్ల పార్టీకి చందాలు ఇచ్చి ఆర్థికంగా సాయం చేస్తే గుడ్ అదానీ అంటారు. అది వేరే పార్టీలతో కలిసి వ్యాపారాలు చేస్తే బ్యాడ్ అదానీ అంటారు. తెలంగాణలో అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ గాంధీ సమర్థిస్తున్నారా? తెలంగాణ కన్నా తక్కువ తలసరి ఆదాయం ఉన్న కెన్యా ప్రభుత్వం ఆత్మగౌరవంతో వ్యవహరించింది. అదాని మీద అమెరికాలో కోర్టు తీర్పు ఇవ్వగానే, అదానీతో వ్యాపార సంబంధాలను రద్దు చేస్తామని కెన్యా అధ్యక్షుడు ప్రకటించారు. రాహుల్ గాంధీ మాత్రం అదానీ దుర్మార్గుడు అంటారు. మరి కెన్యా ఒప్పందాలు రద్దు చేసుకుంటే మీరు ఎందుకు రద్దు చేయటం లేదు? అదానీ నుంచి రూ.12,400 కోట్ల వ్యాపార ఒప్పందాలు చేసుకున్నారని కేటీఆర్ గుర్తు చేశారు. రాహుల్ గాంధీ వెంటనే మీ ముఖ్యమంత్రికి ఫోన్ చేసి అదానీతో ఒప్పందాలు రద్దు చేయమని ఆదేశించాలి. ప్రధానితో అదానీ దోస్తీని విమర్శించే రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి అదానీతో దోస్తీ చేస్తే ఎందుకు ఊరుకుంటున్నారు? అదానీతో వ్యాపారం దేశానికి నష్టమని రాహుల్ గాంధీ అంటారు. మరి తెలంగాణకు ఏ విధంగా మేలు జరిగిందో చెప్పాలి. కాంగ్రెస్ హైకమాండ్‌ను కాదని తెలంగాణలో అదానీకి రెడ్ కార్పెట్ వేశారా? అలాగైతే కాంగ్రెస్ పరంగా అది చాలా నష్టం చేసే పని. వెంటనే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల కూడా అదానీతో ఒప్పందాలను పునసమీక్షించాలని కోరారని కేటీఆర్ గుర్తు చేశారు.స్కిల్ యూనివర్సిటీకి విరాళం సరియైనదేనని రాహుల్ గాంధీ భావిస్తున్నారా? అదానీ అవినీతి పరుడని రాహుల్ గాంధీ అంటుంటారు. అలాంటి వ్యక్తితో వ్యాపారం ఎందుకు చేస్తున్నారు? ఇదంతా రాహుల్ గాంధీకి తెలిసే జరుగుతుందని భావిస్తున్నాం. రేవంత్ రెడ్డి గారిపై వెంటనే చర్యలు తీసుకోండి. స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన వంద కోట్లు వెనక్కి ఇవ్వండి. రామన్నపేటలో అదానీ సిమెంట్ ఫ్యాక్టరీకి ప్రజాభిప్రాయ సేకరణకు ప్రజలు వ్యతిరేకిస్తుంటే కాంగ్రెస్, బీజేపీ ఎందుకు నోరు విప్పడం లేదు? దేశం ప్రతిష్ట మంటగలిసిపోతే బీజేపీ ఎందుకు స్పందించటం లేదు? బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ ప్రయోజనాల కోసం నిజమైన పోరాటం చేస్తోంది. అదానీ వ్యవహారంపై ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ వెంటనే స్పందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అదానీ బండారం మళ్లీ అంతర్జాతీయంగా బయటపడింది. అమెరికా నుంచి ఆఫ్రికా సహా దేశంలో ఆయన వ్యవహారంపై ప్రకంపనలు మొదలయ్యాయి. అదానీపై కేసు పెట్టాలని, జేపీసీ వేయాలని ఎన్నిసార్లు కోరినప్పటికీ ప్రధాని మోడీ పట్టించుకోలేదు. అదానీ కంపెనీలకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు రెండుసార్లు బయటపడింది. అమెరికాలో ఓ కోర్టు అదానీ సంస్థ లంచాలు ఇచ్చినట్లు తీర్పు చెప్పింది. గతంలో హిండెన్ బర్గ్ అనే సంస్థ కూడా అవకతవకలు జరిగినట్లు చెప్పింది. అదానీ అంశం కారణంగా భారతదేశ ప్రతిష్ట అంతర్జాతీయంగా మసకబారింది. అదానీ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టి చాలా మంది మధ్యతరగతి మదుపర్లు నష్టపోయారని కేటీఆర్ తెలిపారు. అదానీ ఎన్నిసార్లు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ప్రయత్నించినా మేము ఆయనను రానివ్వలేదు. అదానీ మమ్మల్ని కలిసి వ్యాపారం చేస్తామని అడిగాడు. కానీ మేము ఆయనకు మర్యాదపూర్వకంగా చాయ్ తాగించి పంపించేశాం. అదానీతో ఎలాంటి ఒప్పందాలు చేసుకోలేదు. కానీ కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటించింది. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే ఎర్రతివాచీలు కాంగ్రెస్ పరిచింది. కాంగ్రెస్‌కు మాకు ఉన్న తేడా అదే. అదానీ విషయంలో బడే భాయ్ ఆదేశించగానే%ొ%చోటే భాయ్ అదానీకి రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలికాడని కేటీఆర్ పేర్కొన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అదానీ సంస్థలతో రూ.12,400 కోట్లు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు ఘనంగా చెప్పారు. 5000 కోట్లు గ్రీన్ ఎనర్జీ, 5000 కోట్లు డేటా సెంటర్, సిమెంట్ పరిశ్రమ పెట్టుబడులు ఇలా మొత్తం రూ.12,400 కోట్ల పెట్టుబడులు చేసుకున్నామని చెప్పారు. తెలంగాణ డిస్కంలను అదానీకి అప్పగించేందుకు ఓల్డ్ సిటీ బిల్లుల వసూళ్ల డ్రామా మొదలుపెట్టారు. అదానీకి డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు కుట్ర చేశారు. యాదాద్రిలోని రామన్నపేటలో సిమెంట్ పరిశ్రమ వద్దని ప్రజలు వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పట్టించుకోలేదు. ఏ మూసీ శుద్ధి అంటున్నారో అదే మూసీ సిమెంట్ ఫ్యాక్టరీ కారణంగా మురికి మాయం అవుతుందని చెప్పినా పట్టించుకోలేదు. ప్రజాభిప్రాయ సేకరణ చేసినట్లుగా మమ అనిపించి అదానీకి సహకరించే పని చేశారు. పైన బడే భాయ్ ఆదేశించటంతో%ొ%కింద చోటా భాయ్ ఆచరించాడని కేటీఆర్ ధ్వజమెత్తారు.దీంతో అదానీ గుండె ఉప్పొంగిపోయి స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్ల విరాళం ఇచ్చాడు. ఇవన్నీ వ్యవహారాలు కూడా కుట్ర అని మేము భావిస్తున్నాం. రూ. 12,400 కోట్లతో తెలంగాణలో అదానీ సామ్రాజ్యాన్ని తీసుకొచ్చే పని చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఇంట్లో నాలుగు గంటల పాటు అదానీ సమావేశమయ్యారు. అదానీ వ్యాపార విస్తరణ తెలంగాణలో ఇంత జరుగుతుంటే కాంగ్రెస్ హైకమాండ్‌కు తెలియదా? చిన్న కార్పొరేషన్ పదవికి కూడా కాంగ్రెస్‌లో హైకమాండ్ పర్మిషన్ కావాలి. మంత్రి వర్గ విస్తరణకు కూడా ఇప్పటివరకు హైకమాండ్ పర్మిషన్ ఇవ్వలేదు. అలాంటప్పుడు అదానీతో ఒప్పందాలకు కాంగ్రెస్ హైకమాండ్ పర్మిషన్ లేదని భావించాలా? అని కేటీఆర్ ప్రశ్నించారు.

మొదటి పేజీ తరువాయి

# 7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాల్లో కార్నివాల్


ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం సందర్భంగా ప్రజా విజయోత్సవాలు ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. హైదరాబాద్ లోని ఎల్.బీ స్టేడియంలో పాఠశాల విద్యార్థుల దినోత్సవం, వరంగల్ లో మహిళా దినోత్సవం కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని, అదేవిధంగా ఈనెల 30 వ తేదీన మహబూబ్ నగర్ లో రైతు దినోత్సవం నిర్వహిస్తున్నట్టు వివరించారు. అదేవిధంగా డిసెంబర్ 7, 8, 9 తేదీలలో హైదరాబాద్ ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో కన్నుల పండగగా కార్నివాల్, లేజర్ షో, పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ మూడు రోజుల ఉత్సవాలలో మహిళలు, పిల్లలు, పౌరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటికే, ప్రతీ జిల్లాలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ విజయవంతంగా జరుగుతున్నాయని, అదేవిధంగా ప్రతీ గ్రామ స్థాయి నుండి, మండలాలు, జిల్లా స్థాయి వరకు ఈ ప్రజా విజయోత్సవాలు పండగ వాతావరణంలో నిర్వహించాలని తెలియచేసారు. ప్రతీ శాఖలో ఈ సంవత్సర కాలంలో అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలపై అంతర్గతంగా వేడుకలు నిర్వహించుకోవాలని డిప్యూటీ సి.ఎం ఆదేశించారు. ఈ సంవత్సర కాలంలో చేపట్టిన విజయాలను ప్రతీ వ్యక్తికీ చేరవేసేలా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లను విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ బడులలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది పాలనలో సాధించిన విజయాలను సక్సెస్ స్టోరీలను తమ వెబ్సైట్లో, సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న దాదాపు 70 లక్షల స్వయం సహాయక మహిళలకు సున్నా వడ్డీ పథకం, బ్యాంకు లింకేజీలు, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ తదితర మహిళా సాధికారత పథకాల వివరాలన్నీ వారికి చేరవేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ విజయాలపై ప్రత్యేకంగా రూపొందించిన హోర్డింగులు, షార్ట్ ఫిలిం లు, తదితర ప్రచార అంశాలను హోర్డింగులు, ప్రకటనలు, సోషల్ మీడియాలా ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో ఉన్న దాదాపు 25 వేల ఆర్టీసీ బస్సుల పై ఈ హోర్డింగులు ఏర్పాటు చేయాలను అన్నారు. ప్రధానంగా ప్రభుత్వ గ్యారెంటీలలో భాగంగా అమలు చేస్తున్న ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ. 500 లేక్ గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ కవరేజి పెంపు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ విషయా సంస్థల ఏర్పాటు తదితర పథకాలపై పాఠశాల విద్యార్థులు వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, ఈ ప్రజా విజయోత్సవాలు పురస్కరించుకొని రాష్ట్రంలో నర్సింగ్, పారా మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం, 200 విద్యుత్ సబ్ స్టేషన్ల ప్రారంభం, 9007 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందచేయడం, ఆరు ప్రధాన పాలసీలను ముఖ్యమంత్రి గారిచే ప్రారంభించుకోవడం తదితర కార్యక్రమాలను కూడా చేపడుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రజా విజయోత్సవాలా నిర్వహణపై వివిధ శాఖల కార్యదర్శుల సలహాలు, సూచనలను డిప్యూటీ సి.ఎం స్వీకరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు నవీన్ మిట్టల్, శైలజా రామయ్యర్, శ్రీధర్, క్రిస్టినా జోంగ్తు, హోంశాఖ ముఖ్య కార్యదర్శి రవీ గుప్తా, హైదరాబాద్, సైబరాబాద్ నగర పోలీస్ కమిషనర్లు సి.వీ ఆనంద్, మొహంతి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హరీష్, ÷ర్పొరేషన్ల డీజీ నాగి రెడ్డి, సి.ఎం. ఓ అధికారులు షా నవాజ్ కాసీం, మాణిక్ రాజ్, శ్రీనివాసులు, శ్రీరామ్ కర్రీ వివిధ శాఖల కార్యదర్శులు ఉన్నతాధికారులు హాజరయారు.


తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## సహస్ర లింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ కమిటీ ప్రమాణ స్వీకారం.

**తెలంగాణవీణ కాప్రా :**

కాపా కాప్రా సర్కిల్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కమలానగర్ లోని శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి కమిటీని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ నియమించింది.ఆలయ అభివృద్ధినే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి కొండా సురేఖ , ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలు, సూచనల మేరకు ఆలయ పునర్నిర్మాణానికి కమిటీని నియమించారు .ఆలయ పునర్నిర్మాణానికి నియమించిన కమిటీ సభ్యులుపెద్ది నాగరాజ్, భీం రెడ్డి భూపాల్ రెడ్డి, ముదిగొండ లింగం, బి. నర్సిములు, సుంకు శ్రీకాంత్ రెడ్డి, నీలకంటి ప్రవీణ్ కుమార్, గద్దె భవాని, ఎం సి విష్ణు, గందుల్లా శివ కుమార్, ఉదయ్ కుమార్ రెడ్డి, పోతరాజు అరుణ్ కుమార్, కల్లపు ప్రకాష్, దువ్వ వెంకట్ రావు, పద్మావతి,శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారుకార్యక్రమం లో ఆలయం ఈ ఓ శ్రీనివాస్ రావు గారు ,డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ ,మాజీ కార్పొరేటర్లు సింగి రెడ్డి ధనపాల్ రెడ్డి ,పావని రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవ రెడ్డి విట్టల్ నాయక్ ,పాకాల రాజు ,అజీజ్ ,పూర్ణ యాదవ్ ,అనిల్ ,తదితరులు పాల్గొన్నారు.





## చెరువుల్లో చేప విత్తనాలు విడిచిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

యాదగిరిగుట్ట మండలంలోని పలు గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేప పిల్లల విత్తనాలను విడుదల చేసారు.యాదగిగుట్ట మండలం మల్లాపూర్,వంగపల్లి,కాచారం,సాధువేల్లి గ్రామాల్లో ఉన్నటువంటి చెరువుల్లో చేపపిల్లల విత్తనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు,ముదిరాజ్ కుల సోదరులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## వివాహ వేడుకలో పాల్గొన్న నాయకులు

**తెలంగాణవీణ – కూకట్ పల్లి...**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, దళిత రత్న అవార్డు గ్రహీత, మేకల మైఖేల్ కుమారుడు,రవితేజ, విద్యల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్, సునీత మహేందర్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి , సంజీవరావు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి లక్ష్మీనారాయణ, రేష్మ ,ప్రవీణ్ కుమార్ ఫణీంద్ర కుమార్, నజీర్ భాయ్ అక్బర్ శివ చౌదరి తదితర నాయకులు పాల్గొన్నారు.





## కొండ పైన అమ్మ వారి కి ఊంజల్ సేవ

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

యాదగిరి గుట్ట కొండ పైన శుక్ర వారం సందర్భంగా అమ్మవారికి ఊంజ ల్ సేవ జరిపించారు.





## తార్నాకలో ప్రారంభమైన జాతీయ స్థాయి సీనియర్ సిటిజెన్స్ స్పోర్ట్స్


**తెలంగాణ వీణ/తార్నాక::**

తార్నాక ఫోరం ఫర్ సీనియర్ సిటిజెన్స్, సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఫర్ స్పోర్ట్స్, గేమ్స్, నాగార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న 3వ టోర్నమెంట్ శుక్రవారం తార్నాకలో ప్రారంభమైంది.ఈ సందర్భంగా రూపొందించిన స్పోర్ట్స్ అసోసియేషన్ పతాకాన్ని ఓయూ మాజీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టి. తిరుపతిరావు ఆవిష్కరించారు. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్లో క్యారెమ్స్, చెస్, టేబుల్ టెన్నిస్, బాల్ బ్యాడ్మింటన్, బ్రిడ్జి తదితర క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 150 మంది 61 ఏళ్లు దాటిన సీనియర్ సిటిజెన్స్ హాజరైనారు. వయోభారాన్ని మరిచిపోయి వృద్ధులు ఉత్సాహంగా క్రీడా పోటీల్లో పాల్గొంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రసిడెంట్ టి.వి.రావు, సెక్రటరీ శేషసాయి, మనోహర్రెడ్డి, జలంధర్రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరుణ్ ఐనాల. తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ప్రసిడెంట్ డా. పి. మోహన్రావు, తదితరులున్నారు.









## అన్ని భాష పుస్తకాలను అందుబాటులో ఉంచాలి

## - రాష్ట్ర గ్రంథాలయం చైర్మన్. రియాజ్




**తెలంగాణవీణ , కాప్రా**

కాప్రా సర్కిల్ పరిధిలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన కేఎల్ మహేంద్ర సామాజిక అధ్యాయన కేంద్రాన్ని శుక్రవారం సామజిక రాజకీయ విశ్లేషకులు మల్లేపల్లి లక్ష్మయ్య తో కలిసి రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ ప్రారంభించారు. స్టడీ సర్కిల్ కార్యదర్శి జి. దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్దమయ్యే రీతిలో ఉన్నత స్థాయికి చేరుకునే లక్ష్యంగా పలు పుస్తకాలు అధ్యానం చేయడం తో పాటు తప్పని సరిగా వార్త పత్రికలను చదవడం అలవాటు చేసువాలన్నారు . తనవంతు గా ఈ స్టడీ సర్కిల్ కు పరీక్ష లకు అవసరం అయ్యే పుస్తకాలను పూర్తి స్థాయిలో అందిస్తానన్నారు. అందుబాటులో లేని పుస్తకాలు అన్నిటిని డిజిటల్ చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ స్టడీ సర్కిల్ లో ఇంటర్నేట్ తో కూడిన కంప్యూటర్ లను ఏర్పాటు చేయవల్సిన అవసరం ఉందన్నారు అదేవిధంగా తరచు మేధావులతో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం వల్ల పోటీ పరీక్షలకు సిద్దమయ్యే విద్యార్థులు తమ సందేహలను నివృత్తి చేసుకో గల్గుతారన్నారు. శాస్త్రీయ దృక్పధం తో పరిశోధనాత్మక అధ్యానం సరయిన ఫలితాలను ఇస్తుందాన్నారు. పారిశ్రామిక ప్రాంతాల్లో ట్రేడ్ యూనియన్ లను ఏర్పాటు చేయడం ఈసీఐఎల్, హెచ్ సీఎల్ లాంటి పలు సంస్థల ప్రతినిధి గాఉంటూనే సింగరేణి కోల్ బెల్ట్ కార్మిక ఉద్యమలకు నాయకత్వం వహించి ప్రజల ను చేతన్యపరిచిన గొప్ప వ్యక్తి కేఎల్ మహేంద్ర అని కొనియాడారు సమాజాన్ని సమాజ రుగ్మాతలను తొలిగించే లక్ష్యంగా కృషి చేసిన అయన పేరుతో నెలకొల్పిన గ్రంథాలయాన్ని అందరూ వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నారాయణ, అల్ ఇండియా ప్రోగ్రెస్సివ్ ఫోరమ్ కన్వీనర్. స్టాలియన్ ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, జిల్లా అధ్యక్షులు టి సత్య ప్రసాద్ లు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1న మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలి - చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి.

**తెలంగాణ వీణ,మల్కాజిగిరి...**

డిసెంబర్ ఒకటో తారీఖున జరిగే మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. శుక్రవారం ఓల్డ్ నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్లో మాలల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్క మాల జాతి చెందిన ప్రతి ఒక్కరు డిసెంబర్ ఒకటో తారీఖున పెరేడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహగర్జన సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. మాలలంతా ఏకమై మరో ఉద్యమానికి నాంది పలకండి రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ ఉంటే చూస్తూ ఊరుకో వద్దు అని అన్నారు. మన హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించుకుందామన్నారు. తెలంగాణలో సెకండ్ ప్లేస్ లో మాలలు ఉన్నారని తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ వారసులుగా రాజ్యాంగ హక్కులు కాపాడుతూనే మాలల ఆత్మ గౌరవాన్ని కాపాడుకునే ఉద్యమంలో భాగంగా భాగస్వామ్యం అవుదాం అన్నారు. అనంతరం మాలల సింహగర్జన పోస్టర్ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగరాజు,మాల సంఘం నాయకులు రాజు వస్తాదు, రావుల అంజయ్య, చెన్నయ్య, గంగాధర్ కృష్ణ, ఎలివేల గణేష్, ఉపేందర్, నీలం సతీష్, లక్ష్మీపతి, తదితరులు పాల్గొన్నారు









## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ...

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**తెలంగాణ ,వీణ ,మల్కాజిగిరి..**

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోసి.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా వైద్య చికిత్స కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో చెక్కులను అందజేశారు **లబ్ధిదారుల వివరాలు**..శాలిని కి 13500శ్రీనివాస్ కి 8500జగదీష్ కి 41000ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ తుపాకుల జనార్ధన్, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు




## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి కాంగ్రెస్ సీనియర్ నేత కె చెన్నారెడ్డి

**తెలంగాణ వీణ, మల్కాజిగిరి..**

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును శుక్రవారం సెక్రటరియేట్ లోని తన ఛాంబర్ లో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు , కాంగ్రెస్ సీనియర్ నేత చెన్నారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేపడుతుందని అన్నారు. కానీ ప్రతిపక్షంగా ఉన్న పార్టీ మాత్రం ఏదో రకంగా ప్రజలను రెచ్చగొడుతూ, అభివృద్ధి పనులను ప్రజల్లోకి వెళ్ళకుండా చేయాలనే కుట్ర పన్నుతూ వాటిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, వారు చేసే ప్రయత్నాలను ఎప్పటికప్పుడు, మన బాధ్యతగా తిప్పి కొట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్ళి, మన ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిపనులను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందేలా కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి సమస్యలు మెరుగుపరచాలని జలమండలి ఎండి అశోక్ రెడ్డికి వినతి..

### ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కార్పొరేటర్ సునీత యాదవ్

**తెలంగాణ వీణ ,మల్కాజిగిరి..**

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో మంచినీటి సమస్యను మెరుగుపరచాలని కోరుతూ మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఖైరతాబాద్ లోని జలమండలి ఎండి అశోక్ రెడ్డిని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ కలిశారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవులు మారేడ్పల్లి జిఎం వినోద్ కుమార్ ను నీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్, జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్, న్యూ వెంకటేశ్వర నగర్, హిల్ టాప్ కాలనీ, రామాంజనేయ నగర్, బిహారి బస్తీ, తదితర ప్రాంతాలలో వారానికి ఒకసారి మంచినీటి సరఫరా అవుతుందని దానివల్ల గుక్కెడు నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనికి స్పందించిన ఖైరతాబాద్ జలమండలి ఎండి అశోక్ రెడ్డి, అలాగే మారేడ్పల్లి జిఎం వినోద్ కుమార్, డీజీఎం విద్యాసాగర్లు ఒక వారం రోజులలో మంచినీటి ఎద్దడిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మరియు మహిళా నాయకురాలు మరియు బస్తివాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## వారసిగూడ ఏసిపి జైపాల్ రెడ్డి, సి ఐ ఆర్ సైదులు మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నేతలు..

**తెలంగాణ వీణ/తార్నాక:**

ఏసిపి జైపాల్ రెడ్డి వారసిగూడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ హెచ్ఓ ఆర్ సైదులు ను దిశా కమిటీ మెంబర్ బిజెపి స్పోక్స్ పర్సన్ శారదా మల్లేష్ శాలువతో సన్మానించారు ప్రభు గుప్తా గారు బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంట్టి వీరన్న శ్యాంసుందర్ నీలం శ్రీనివాసు బిక్షపతి శ్రీనివాస చారి వేణు బిజెపి సీనియర్ నాయకులు మహేష్ రవి నరసింహా రామకృష్ణ బౌద్ధ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ హనుమంతు అనేకమంది బిజెపి నాయకులు పాల్గొన్నారు







# పైప్ లైన్ నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమం





**తెలంగాణ వీణ /యాదగిరి గుట్ట:**

శ్యాదగిరిగుట్ట పట్టణం లో జరిగిన 210 కోట్ల తో కొమురవెల్లి మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి హెచ్ యం డబ్ల్యూ యస్ సెగ్మెంట్ ( ఆలేరు భువనగిరి సెగ్మెంట్ )సంబంధించి పైప్ లైన్ నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిలుగా నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు, పంచాయతీరాజ్ మరియు గ్రామీణభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క, ఆర్ అండ్ బి సినిమాటోగ్రాఫి శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ముందుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ 16 కిలోమీటర్ల మేర మల్లన్న సాగర్ నుంచి హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ సెగ్మెంట్స్ మిషన్ భగీరథ పైపు లైన్ పనులు ప్రారంభిస్తామన్నారు. రూ. 210 కోట్ల వ్యయంతో మిషన్ భగీరథ పైపు లైన్ నిర్మాణం చేపడుతున్నామన్నారు.ఆలేరు - భువనగిరి సెగ్మెంట్లో తాగు నీరు సమస్య ఇక ఉండదన్నారు.గత ప్రభుత్వం వైటీడీఏ అభివృద్ధి పేరుతో వేల ఎకరాలను లాక్కుందన్నారు.ఇప్పటివరకు గత ప్రభుత్వాల నిర్లక్ష్యం ఇంకా బాధితులకు పరిహారం ఇవ్వలేదన్నారు.గోదావరి నీళ్లతో 90 చెరువులను నింపుతున్నామన్నారు.మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.స్వయాన సీఎం రేవంత్ రెడ్డి మూసీకి మద్దతుగా పాదయాత్ర చేశారన్నారు.వెనుకబడిన గ్రామాల అభివృద్ధికి ఆర్టీసీ బస్సులు నడపాలని కోరారు.ఆలేరు నియోజకవర్గంలోని గ్రామాలకు రోడ్లు వేసి అభివృద్ధి చేయాలని మంత్రి సితక్కను కోరారు.ఇప్పటికే సాగునీరు అందిస్తున్నామనిరానున్న 3 నెలలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగునీరు అందిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఈ సమావేశంలో మాట్లాడారు.



## తార్నాకలో రోడ్డుపై చెల్లా చెదురుగా పడ్డ సర్వే దరఖాస్తు ఫారాలు



**తెలంగాణ వీణ/తార్నాక:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే దరఖాస్తు ఫారాలు శుక్రవారం తార్నాక ప్రధాన రహదారిలో మెట్రో స్టేషన్ వద్ద రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ దరఖాస్తు ఫారాలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ ప్రాంతానికి చెందినవిగా అందులో రాసి ఉన్నాయి. ఈ మార్గంలో వెళుతున్న వాహనదారులు రోడ్డుపై పడి ఉన్న సర్వే ఫారాలను చూసి ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ సర్వేపై ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయి. దీంతో కొన్ని ప్రాంతాల్లో కొన్ని వర్గాల వారు సర్వేకు సహకరించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఈ సర్వే ప్రాముఖ్యతను ప్రజలకు అవగాహన కల్పించడంలో అంతంత మాత్రంగానే ఉంది. ఈలాంటి పరిస్థితుల్లో సర్వే వివరాలు పూర్తి చేసిన దరఖాస్తులు రోడ్లపై విచ్చలవిడిగా పడి ఉండటం గమనార్హం.దీనిపై స్థానికులు తెలిపిన సమాచారం మేరకు వివరాలను పూర్తి చేసిన దరఖాస్తులను ఆన్లైన్ చేయడానికి ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తుండగా దాని నుంచి జారీ రోడ్డుపై పడినట్లు చెప్తున్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీకి సూచనలు చేసేందుకు అవకాశం రావడం ఎంతో గర్వంగా ఆనందంగా ఉంది - కేశబోయిన శ్రీధర్

**తెలంగాణ వీణ, హైదరాబాద్**



.... ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సూచనలు చేసేందుకు అరుదైన అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని హైదరాబాద్ సెంట్రల్ బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి కార్యాలయం నుంచి తనకు ఫోన్ కాల్ వచ్చిందని తెలిపారు. ఈ మధుర క్షణాలను ప్రజలతో పంచుకోవడం ఎంతో గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. 31/10/2024 రోజు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీకి నా సూచనలు అందించే అరుదైన అవకాశం నాకు లభించిందన్నారు. ఈ సూచనలను పి ఎం ఓ కార్యాలయం 16/11/2024 న అధికారికంగా స్వీకరించడం జరిగిందన్నారు. నా సూచనల గురించి పి ఎం ఓ కార్యాలయం నుండి నాకు కాల్ రావడం నాకు గర్వంగా మరియు ఎంతో గౌరవంగా అనిపిస్తోందని పేర్కొన్నారు. ఇది నా జీవితం లో ఒక కీలకమైన ఘట్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ అపూర్వమైన క్షణాన్ని మీ అందరితో పంచుకోవడం నాకు చాలా సంతోషకరంగా, బాధ్యతతో కూడినదిగా అనిపిస్తోందని కేశ బోయిన శ్రీధర్ పేర్కొన్నారు.

## మహారాష్ట్రలో గెలిచేది కాంగ్రెస్ పార్టీనే

### ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు తప్పవుతాయి

### కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

**కర్ణాటక,నవంబర్22(తెలంగాణ వీణ):**

మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భాగస్వామిగా ఉన్న కూటమిలే విజయం సాధిస్తాయని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. రెండు రాష్ట్రాల్లో బీజేపీ కూటమిలే విజయం సాధిస్తాయంటూ ఎగ్జిట్ పోల్స్ వేసిన అంచనాలు తప్పవుతాయని డీకే చెప్పారు.ఉత్తర కన్నడ జిల్లాలోని మురుడేశ్వర దేవాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడిన శివకుమార్.. 'తప్పకుండా మేమే గెలుస్తాం. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారవుతాయి' అని అన్నారు. తాను మహారాష్ట్రలో ప్రచారం నిర్వహించానని, అక్కడి జనాధరణను చూస్తే తప్పకుండా గెలుస్తామనే నమ్మకం కలిగిందని డీకే చెప్పారు.ఇదిలావుంటే మహారాష్ట్రలో స్వల్ప తేడాతో కాంగ్రెస్ భాగస్వామిగా ఉన్న ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమే విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. తాను మహారాష్ట్రకు వెళ్లానని, పలువురు నేతలతో మాట్లాడానని, పరిస్థితి ప్రతిపక్ష కూటమికే అనుకూలంగా ఉందని చెప్పారు.

# చిల్కానగర్ డివిజన్ బాలాజీ ఎంక్లేవ్ కాలనీలో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ బన్నాల





**తెలంగాణ వీణ, ఉప్పల్....**

చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పలు డిపార్ట్మెంట్ల అధికారులతో హార్టికల్చర్ డిపార్ట్మెంట్, శానిటేషన్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్,మరియు ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి కాలనీలో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు.డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ కాలనీలో పలు పార్కులను సందర్శించి పార్కులలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని పార్కులలో బెంచీలు, వాకింగ్ ట్రాక్ మరియు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కాలనీ సభ్యులు కోరడం జరిగింది.అదేవిధంగా కాలనీలోని కొన్ని వీధుల్లో వాటర్ లాగిన్ పాయింట్లో రోడ్ల మరమ్మతులు చేయాలని కోరారు.బాలాజీ ఎంక్లేవ్ మరియు నార్త్ కళ్యాణ్ పూరిలో రెండు జీవీపీ పాయింట్ల వద్ద కాలనీ నిధులతో కెమెరాలు ఏర్పాటు చేస్తామని కాలనీ అధ్యక్షులు తెలపడాన్ని కార్పొరేటర్ అభినందించారు. బాలాజీ ఎంక్లేవ్ మెయిన్ రోడ్ లో వీధి దీపాలకి చెట్ల కొమ్మలు అడ్డుగా ఉన్నాయని వెంటనే వాటిని తొలగించాల్సిందిగా కోరడం జరిగింది.నూతనంగా చౌరస్తాలలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ ను కోరడం జరిగింది.పర్యటనలో భాగంగా చెప్పిన అన్ని సమస్యలకు వివిధ శాఖల అధికారులకి కార్పొరేటర్ గీత ప్రవీణ్ వెంటనే చర్యలు చేపట్టాలని కొత్త పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో నిధులు వెచ్చించి పనులను తురతగతిన పూర్తి చేసే విధంగా చేస్తామని కాలనీ అసోసియేషన్ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ డిపార్ట్మెంట్ ఏఈ నరసింహారావు ,ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఏఈ వినీత్ రావు, శానిటేషన్ సూపర్వైజర్ జగన్, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ బాలరాజ్, బాలాజీ ఎంక్లేవ్ కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, అసోసియేషన్ సలహాదారులు వేణుగోపాల్ రెడ్డి, సభ్యులు కెవిన్ కెనడి ,రమణ, మస్తాన్ వలి, శశి కుమార్, కేశవ్ రెడ్డి రామారావు, రాంప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే పదేళ్లు భారత్‌దే..

### 2040నాటికి చైనా, అమెరికాలను దాటేస్తుంది

### మాజీ యూరోపియన్ కమీషనర్ గుంథర్ హెచ్. ఓటింగర్

**హైదరాబాద్,నవంబర్22(తెలంగాణ వీణ):**

రాబోయే పదేళ్లు భారత్‌దే. అదే సమయంలో, 2040 సంవత్సరం ముగిసేలోపు భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. చైనా, అమెరికా వంటి అగ్రరాజ్యాను వెనుక్కు నెట్టుతుంది. యువ జనాభా కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం అగ్రగామిగా ఉండబోతోంది. భారతదేశం అతిపెద్ద ప్రత్యేకత దాని యువ జనాభా. ఎవరు, విద్యావంతులే కాకుండా, నైపుణ్యం కలిగిన %×ు% నిపుణులు తయారవుతారు. ఈ విషయాలను టీవీ9 న్యూస్9 గ్లోబల్ సమ్మిట్‌లో ఎనర్జీ, డిజిటల్ ఎకానమీ, హెచ్ఆర్ మాజీ యూరోపియన్ కమీషనర్ గుంథర్ హెచ్. ఓటింగర్ ఈ విషయాలు చెప్పారు. డిజిటల్ ఎకానమీ: విజన్ ఫర్ ది నెక్ట్స్ డికేడ్ అనే అంశంపై ఆయన ప్రసంగించారు. గుంథర్ ఈ శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కీలక విషయాలను వెల్లడించారు. భారత్ %-% జర్మనీలతో యూరప్ మొత్తం ప్రయోజనం పొందుతుందని గుంథర్ హెచ్ ఒటింగర్ స్పష్టం చేశారు. శిఖరాగ్ర సమావేశంలో తన విజన్‌ని ప్రదర్శిస్తూ, భారతదేశం, జర్మనీ, యూరప్ చేతులు కలిపితే, ఈ మూడింటికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. భారత్‌లోని మానవ వనరులు, జర్మనీ, యూరప్‌ల సంప్రదాయాలు కలిస్తే ఇరు ప్రాంతాలు ప్రగతి పథంలో ఎంతో ముందుకు వెళ్లగలవని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, యూరప్‌ల మధ్య సాధారణ వాణిజ్య ఒప్పందం జరగాలని ఆయన అన్నారు. తద్వారా రెండు ప్రాంతాల మధ్య గరిష్ట వాణిజ్యం పెరుగుతుంది. అదే సమయంలో ఎగుమతి, దిగుమతి, వాణిజ్యం రెండు దేశాల మధ్య లేదా భారతదేశం మొత్తం ఐరోపా మధ్య పెరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. వచ్చే 10 సంవత్సరాలలో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద %+ఞా% భాగస్వామి అవుతుందన్న నమ్మకం తనకు ఉందని గుంథర్ హెచ్. ఒట్టింగర్ అన్నారు. జనాభా, విద్యావిధానం కారణంగా 2040 నాటికి భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందన్నారు. ఆ తర్వాత చైనా, ఆ తర్వాత అమెరికా, ఆ తర్వాత యూరప్ దేశాలు కనిపిస్తాయి. భారత్ యువ దేశమని, జర్మనీ పాత దేశమని అన్నారు. అటువంటి పరిస్థితిలో, భారతదేశం సంభావ్యత దాని యువతరంలో ఉంది. తమ పిల్లలను జర్మనీకి పంపించాలని భారత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇక్కడి యూనివర్సిటీల్లో చదివి ఇక్కడి ఐటీ కంపెనీల్లో ఉద్యోగం చేయాలని కోరారు. జర్మనీకి భారత యువకులు కావాలని గుథర్ అభిప్రాయపడ్డారు

మొదటి పేజీ తరువాయి

## భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి

దేశ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేసే గొప్ప కార్యక్రమం అని లోక్ మంథన్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. భారతదేశ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, మన పరంపర చాలా ఘనమైనవి అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గురించి మాట్లాడతాం.. పాటిస్తాం అన్నారు. ఇదే మన బలం, ఇదే మన స్థైర్యం అని తెలిపారు. ఇన్ని భిన్న సంస్కృతులు ఒకేచోట ఉండటం నిజంగా చాలా గొప్ప విషయం అన్నారు. ఇవన్నీ కలిసిన సుందరమైన ఇంద్రధనస్సు లాంటి దేశం మనదన్నారు. వనవాసి, నగరవాసి అని లోకమంథన్ కార్యక్రమంలో.. అహల్యాబాయ్ హోల్కర్, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరాంగనల పై ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని తెలిసి హర్షం వ్యక్తం చేశారు. వారి ప్రేరణ ఎప్పటికీ మనకు అవసరం అన్నారు. విదేశాల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తుండటం అభినందనీయం అన్నారు. ఇండోనేషియా సహా వివిధ దేశాల ప్రతినిధులు ఈ వేదిక ద్వారా తమ సంస్కృతిని ప్రదర్శిస్తుండటాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. భారతదేశ ఆధ్యాత్మిక భావనలు, కళలు, సంగీతలు, విద్య, వైద్య విధానాలు ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని పొందాయన్నారు. ప్రపంచానికి మనం జ్ఞాన దర్శనం చేశామన్నారు. ప్రపంచమంతా ప్రస్తుత సమయంలో మళ్లీ భారతదేశ జ్ఞానాన్ని పంచాల్సిన అవసరం ఏర్పడింది. విదేశీ శక్తులు శతాబ్దాలుగా మన మీద జులూం ప్రదర్శించాయి. మన సంస్కృతిని, భాషను, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను విధ్వంసం చేశాయి. మనలో ఐకమత్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని తెలిపారు. మనలో బానిస మూలాలను చొప్పించారన్నారు. కానీ మన దేశ ప్రజలు సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ.. వీటిని నిరంతరం జీవింపజేశారన్నారు. ఇకపైనా వీటిని కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. భారతదేశం బానిసత్వ మూలాలను తొలగించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజ్ పథ్ పేరు కర్తవ్యపథ్ మారిందన్నారు. దర్బార్ హాల్ పేరు.. గణతంత్ర మండప్ గా మార్చామన్నారు. ఇది బానిసత్వ ఆలోచనలను తొలగించే దిశగా జరుగుతున్న ప్రయత్నం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. ఇటీవల.. ఓ హైకోర్టులో మహిళా జడ్జి విగ్రహాన్ని ప్రారంభించారన్నారు. కానీ ఆ విగ్రహం కళ్లకు నల్లని గంతల కట్టలేదని, ఇది మనం సాధిస్తున్న మార్పుకు సంకేతం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమన్నారు. ఐకమత్యం, సమరసతే మన సభ్యత.. మన భవిష్యత్తు అన్నారు. ఈ దిశగా మనమంతా కలిసి పనిచేద్దామన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. లోక్ మంథన్ కార్యక్రమం అనంతరం బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుగు ప్రయాణం అయ్యారు. నేటితో రాష్ట్రపతి రెండు రోజుల పర్యటన ముగిసింది.






# అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయం

**తగిన సమయంలో నిర్ణయం తీసుకునే అధికారం**

**ఐదేళ్ల అసెంబ్లీ కాలం దృష్టిలో పెట్టుకోవాలని సూచన**

**నాలుగు వారాల గడువు పెడుతూ ఇచ్చిన తీర్పు కొట్టివేత**

**అనర్హత పిటిషన్‌పై హైకోర్టు సిజె ధర్మాసనం సంచలన తీర్పు**

హైదరాబాద్,నవంబర్22(తెలంగాణ వీణ):

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టేసింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్‌దేనని కూడా స్పష్టం చేసింది. 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. భారాస తరపున ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరడంతో వారిపై అనర్హత వేటు వేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితోపాటు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. అనర్హత పిటిషన్‌లను స్పీకర్ స్వీకరించకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. సెప్టెంబరు 9న దీన్ని విచారించిన సింగిల్ జడ్జి.. 4 వారాల్లో అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలని తీర్పు వెలువరించారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అసెంబ్లీ కార్యదర్శి వి.నరసింహాచార్యులు దాఖలు చేసిన అప్పీళ్లపై ఇటీవల వాదనలు ముగియగా తీర్పును వాయిదా వేసింది. తాజాగా స్పీకర్ తీసుకోవాలంటూ శుక్రవారం ఉన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించింది. దీంతో జంపింగ్ జంపాగ్‌లకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పారటీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకునేలా అదేశాలు ఇవ్వాలని కోరుతూ



బీఆర్‌ఎస్ నేతలు పిటిషన్ వేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా టైం ఫ్రేమ్ ఫిక్స్ చేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం వినోద్ కుమార్‌కు సింగిల్ బెంచ్ ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఆదేశాలను సవాలు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్ చేశారు. అసెంబ్లీ కార్యదర్శి రిట్ అప్పీల్‌పై హైకోర్టు తీర్పు ప్రకటించింది. స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు డివిజన్ బెంజ్ స్పష్టం చేసింది. స్పీకర్‌కు ఏలాంటి నిర్దుష్ట సమయం అంటూ లేదని హైకోర్టు తేల్చిచెప్పింది. తగిన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు కొట్టేవేసింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై 10వ షెడ్యూల్ ప్రకారం నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు సీజే ధర్మాసనం సూచించింది

# ఇక బిజెపికి నిద్రలేని రాత్రులు తప్పవు

**వయనాడ్ నుంచి ప్రియాంక గెలుపు ఖాయం - అన్నా చెల్లెళ్లు ఇద్దరూ లోక్‌సభలో ఏకిపారేస్తారు**

## కాంగ్రెస్ నేత సచిన్ పైలెట్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,నవంబర్22(తెలంగాణ వీణ):

రాహుల్‌కు తోడు ప్రియాంక కూడా పార్లమెంట్‌లో అడుగు పెట్టబోతున్నారని, ఇక అధికార పార్టీకి వణుకు తప్పదని కాంగ్రెస్ పార్టీ నేత సచిన్ పైలెట్ అన్నారు. ఇద్దరు నేతలు అధికార పార్టీని ఏకి పారేస్తారని అన్నారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభకు ఇటీవల ఉప ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి బరిలో దిగిన ప్రియాంకాగాంధీ కచ్చితంగా విజయం సాధిస్తారని పార్టీ నేత సచిన్ పైలెట్ పేర్కొన్నారు. అంతేకాకుండా పార్లమెంటులో ప్రియాంక, రాహుల్ గాంధీ లు కలిస్తే భాజపాకు నిద్రలేని రాత్రులు వస్తాయన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈమేరకు వ్యాఖ్యానించారు. 'వయనాడ్ నుంచి ప్రియాంక చరిత్రాత్మక విజయం సాధించాలని అందరం ఎదురుచూస్తున్నాం. ఆమె చాలా సంవత్సరాలుగా పార్టీలో పనిచేస్తున్నారు. ఒకానొక సమయంలో ఆమె రాహుల్‌గాంధీ, సోనియా గాంధీ, రాజీవ్‌గాంధీలకు మద్దతుగా విస్తృతమైన ప్రచారం చేశారు. కాబట్టి ఆమె దేశవ్యాప్తంగా అందరికీ తెలిసిన మహిళ. పార్టీ ప్రధాన కార్యదర్శిగా క్యాడర్‌ను చైతన్యపరచడంలో ఆమె తన సత్తా చూపారు. పార్లమెంట్‌లో కేరళలోని ప్రజల కోసం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న మహిళలు, యువకుల కోసం ఆమె తన గళాన్ని విప్పుతారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్ గాంధీ ఉండటంతో ప్రభుత్వం మరింత జవాబుదారీతనంగా వ్యవహరించే పరిస్థితి నెలకొంది. ఈక్రమంలో పార్లమెంటులో రాహుల్, ప్రియాంకలు కలిస్తే భాజపా, ఎన్డీఏలకు నిద్ర లేని రాత్రులే మిగులుతాయి' అని ఆయన తెలిపారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే ఆయన రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలు వచ్చాయి. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ప్రియాంక పోటీకి దిగారు. ఈనెల 13న వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నికలు జరిగాయి. ఈనెల 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.



# అమెరికాలో హైదరాబాద్ యువకుడి మృతి

హైదరాబాద్,నవంబర్22(తెలంగాణ వీణ):

అగ్రరాజ్యం అమెరికాలో చదువులు, ఉద్యోగాల కోసం భారత్ నుంచి ఏటా వేల మంది వెళ్తున్నారు. కొందరు అక్కడే స్థిరపడుతున్నారు. ఇటీవల అమెరికా విడుదల చేసిన జాబితా ప్రకారం ప్రస్తుతం అమెరికాలోని యూనివర్సిటీల్లో భారతీయ విద్యార్థులే అధికంగా ఉన్నారు. దీనిని బట్టి భారతీయులు ఏస్థాయిలో అగ్రరాజ్యం బాట పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇక అమెరికా వెళ్లిన వారు అక్కడ వేర్వేరు కారణాలతో మరణిస్తున్నారు. కొందరు రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందుతుండగా, కొందరు వాటర్ ఫాల్స్‌లో పడి మృతిచెందారు. కొందరు ఆత్మహత్య చేసుకున్నారు. తాజాగా మరో భారతీయుడు అమెరికాలో మృతిచెందాడు. గన్ మిస్‌ఫైర్ కావడంతో ఈ ఘటన జరిగింది.అమెరికాలోని జార్జియా రాష్ట్రంలోని అట్లాంటాలో తెలంగాణలోని ఉప్పల్‌కు చెందిన విద్యార్థి అరుణ్ రెడ్డి(23) ఉంటున్నాడు. నవంబర్ 13న అతని పుట్టిన రోజు. అదే రోజు అతను తన హంటింగ్ లైసెన్స్‌డ్ గన్ శుభ్రం చేస్తుండగా మిస్ ఫైర్ అయింది. ఈ ఘటనలో అరుణ్‌రెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ వార్త తెలుసుకున్న తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవు తున్నారు. ఒక్కగానొక్క కొడుకు తిరిగిరాడనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. బీబీనగర్ పోచంపల్లి మండలం పెద్దరావులపల్లి గ్రామానికి చెందిన వ్యాపారి పాల్వాయి సుదర్శన్‌రెడ్డి దీప దంపతులు ఉప్పల్ బ్యాంక్ కాలనీలో నివాసం ఉంటున్నారు.

# అదానీ గ్రూప్ పై అభియోగాలను విచారిస్తున్న భారత సంతతి అధికారులు

హైదరాబాద్,నవంబర్22(తెలంగాణ వీణ):

భారత బిలియనీర్ గౌతమ్ అదానీ, ఆయన సమీప బంధువు సాగర్ అదానీ, అదానీ గ్రూప్ నకు చెందిన ఇతర ఎగ్జిక్యూటివ్ లపై లంచం ఇచ్చారనే ఆరోపణలపై అమెరికాలో దర్యాప్తు జరుగుతోంది. ఈ దర్యాప్తులో యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (%ూజుజ%) ఎన్ఫోర్స్మెంట్ విభాగం యాక్టింగ్ డైరెక్టర్ సంజయ్ వాధ్వా కీలక పాత్ర పోషిస్తున్నారు. సౌర విద్యుత్ ఒప్పందాల్లో తమకు అనుకూలంగా వ్యవహరించడానికి భారత ప్రభుత్వ ఉన్నతాధికారులకు సుమారు రూ.2,100 కోట్ల మేర లంచం ఇచ్చినట్టు అదానీ ప్రతినిధులపై హైప్రొఫైల్ లంచం ఆరోపణలు కేంద్రీకృతమయ్యాయి. వైట్ హౌజ్ స్పందించేవరకు వెళ్లిన ఈ అభియోగాలపై దర్యాప్తును సంజయ్ వాధ్వా స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. సెక్యూరిటీల ఉల్లంఘనలకు కార్పొరేట్ లీడర్లను బాధ్యులను చేయడంలో వాధ్వాది అందెవేసిన చేయి. సెక్యూరిటీల చట్టాన్ని ఉల్లంఘించినందుకు సీనియర్ కార్పొరేట్ అధికారులు, డైరెక్టర్లతో సహా ఇందులో పాత్ర ఉన్న అందరినీ కమిషన్ విచారిస్తుందని ఇటీవల ఆయన స్పష్టం చేశారు. అభియోగాలు ఏంటి? గౌతమ్ అదానీ , సాగర్ అదానీ ఒక ఆఫర్ ప్రక్రియ ద్వారా అదానీ గ్రీన్ బాండ్లను కొనుగోలు చేయడానికి యుఎస్ పెట్టుబడిదారులను ప్రేరేపించారు. అదానీ గ్రీన్ ప్రాజెక్ట్ భారత్ లో విజయవంతం అవుతుందని, అందుకు వీలుగా ప్రభుత్వ పెద్దలకు, అధికారులకు పెద్ద ఎత్తున లంచాలను ఇచ్చామని వారు యుఎస్ పెట్టుబడిదారులకు చెప్పారు. ఇది అమెరికాలో సెక్యూరిటీ నిబంధనల ఉల్లంఘన అని యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ స్పష్టం చేసింది. సంజయ్ వాధ్వా ఫ్లోరిడా అట్లాంటిక్ విశ్వవిద్యాలయం నుంచి బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, న్యూయార్క్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లా నుంచి టాక్సేషన్ లో మాస్టర్ ఆఫ్ లాస్ (%ూవీ%) పట్టా పొందారు. అదనంగా, అతను టెక్సాస్ సౌత్ కాలేజ్ ఆఫ్ లా హ్యూస్టన్ నుండి జ్యూరిస్ డాక్టర్ డిగ్రీని పొందాడు. అతని వృత్తిపరమైన ప్రయాణం 1996 లో కాహిల్ గోర్డాన్ %ు% రీనెల్ ఎల్ఎల్పిలో టాక్స్ అసోసియేట్ గా ప్రారంభమైంది. 2000 లో, అతను స్కాడెన్, ఆర్ప్స్, స్లేట్, మీఘర్ %ు% ఫ్లోమ్ ఎల్ఎల్పి మరియు అఫిలియేట్స్ లో చేరాడు, పన్ను చట్టంలో అతనిది స్పెషలైజేషన్. వాధ్వా 2003లో ఎస్ఈసీ ఎన్ఫోర్స్మెంట్ విభాగంలో స్టాఫ్ అటార్నీగా చేరారు. రెండు దశాబ్దాలకు పైగా బ్రాంచ్ చీఫ్, అసిస్టెంట్ డైరెక్టర్, మార్కెట్ అబ్యూస్ యూనిట్ డిప్యూటీ చీఫ్ వంటి కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 2021 లో, వాధ్వా ఎన్ఫోర్స్మెంట్ విభాగానికి డిప్యూటీ డైరెక్టర్ గా నియమితులయ్యారు. అనంతరం, 2024 అక్టోబర్ లో యాక్టింగ్ డైరెక్టర్ గా పదోన్నతి పొందారు. వాధ్వాతో పాటు మరో భారత సంతతికి చెందిన తేజల్ షా కూడా అదానీ గ్రూపులపై దర్యాప్తునకు నేతృత్వం వహించడం గమనార్హం.

# ఇన్ఫార్మర్ నెపంతో అన్నదమ్ముల దారుణ హత్య

**ములుగు జిల్లాలో మావోయిస్టుల ఘాతుకం**

ములుగు జిల్లా మరోసారి ఉలిక్కిపడింది. ఇన్ ఫార్మర్ల నెపంతో మావోయిస్టులు ఇద్దరు అన్నదమ్ములను దారుణ హత్య చేశారు. వాళ్లిద్దరినీ గొడ్డళ్లతో నరికి చంపడంతో పాటు సీపీఐ మావోయిస్టు పార్టీ వెంకటాపురం%-% వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరున లేఖ కూడా రిలీజ్ చేశారు.ములుగు జిల్లాలో మావోయిస్టులు రెచ్చిపోయారు. ఇన్‌ఫార్మర్‌ల పేరుతో అన్నదమ్ములను నరికి చంపారు. అన్నదమ్ములు ఇద్దరినీ దారుణంగా హతమార్చడంతో ములుగు జిల్లాలో ఒక్కసారిగా భీకర వాతావరణం నెలకొంది. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ములుగు జిల్లా వాజేడు మండలంలోని పెనుగోలు కాలనీలో ఉంటున్న ఉయిక రమేశ్ పేరూరు పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తుండేవాడు. అతని తమ్ముడు ఉయిక అర్జున్ స్థానికంగా పశువులను మేపుకుంటూ ఉండేవాడు. కాగా ఉయిక అర్జున్ కొద్దిరోజులుగా ఇన్ ఫార్మర్ గా మారి పోలీసులకు సమాచారం చేర వేస్తున్నట్లు మావోయిస్టులు అనుమానించారు. ఈ మేరకు గురువారం అర్ధరాత్రి కొంతమంది మావోయిస్టులు గ్రామంలోకి చొరబడి ఉయిక రమేష్ తో పాటు ఉయిక అర్జన్ ను వేట గొడ్డళ్లతో దారుణంగా హత్య చేశారు. దీంతో ములుగు జిల్లాలో కలకలం చెల రేగింది. విషయం తెలుసుకున్న పోలీసు వర్గాల్లో కూడా అలజడి మొదలైంది. అన్నదమ్ములను హత్య చేసిన అనంతరం భారత కమ్యూనిస్ట్ మావోయిస్ట్ పార్టీ వెంకటాపురం వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరున లేఖ కూడా రిలీజ్ చేశారు. దాని సారాంశం ప్రకారం.. ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు గ్రామానికి చెందిన ఉయికె అర్జున్ గ్రామంలో ఉంటూ పోలీస్ ఇన్ ఫార్మర్ గా మారాడు. అతను వాజేడు మండలంలో ఉంటున్నాడు.అతను షికారు పేరుతో చేపల వేటతో పాటు పశువులను మేపే పేరుతో అడవికి వెళ్లి అంతా తిరిగేవాడు. అక్కడ మావోయిస్టుల దళం మకాంలు, కదలికలు గమనించి స్థానిక పోలీసులకు సమాచారం ఇస్తున్నట్టు మావోయిస్టు పార్టీ నేతలకు అనుమానం కలిగింది. దీంతో పద్ధతి మార్చుకోవాల్సిందిగా చెప్పినా వినడం లేదని పేర్కొంటూ.. అదే కారణంతో ఉయికె అర్జున్ ను ఖతం చేస్తున్నాం అంటూ లేఖలో పేర్కొన్నారు. ఉయికె అర్జున్ ను హతమార్చేందుకు మావోయిస్టులు అతడిని తీసుకెళ్లగా.. అడ్డుకునేందుకు వెళ్లిన అన్న రమేష్ ను కూడా మావోలు గొడ్డలి వేటుతో హత మార్చారని స్థానికులు చెబుతున్నారు. కాగా ఇద్దరు అన్నదమ్ముల హత్యతో ములుగు జిల్లా మరోసారి ఉలిక్కిపడగా.. పోలీసులు అలర్ట్ అయ్యారు. గ్రామంలో పోలీసులు మోహరించి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. స్థానికులు ఎవరూ భయాందోళనకు గురి కావొద్దని సూచిస్తున్నారు. కాగా జిల్లాలో కొద్దిరోజులుగా మావోయిస్టుల కదలికలు ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందగా.. ఇప్పటికే నిఘా పెంచారు.

G9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధి గా ప్రధర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024






తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
23 శనివారం నవంబర్ 2024



# క్రీడలు



## థర్డ్ ఎంపైర్ తప్పిదానికి కేఎల్ రాహుల్ బలయ్యాడా?



మొత్తంగా తొలిరోజు భారత్ ఆస్ట్రేలియాపై పై చేయి సాధించింది. ఇప్పటివరకు 83 పరుగుల లీడ్ లో నిలిచింది. బుమ్రా నాలుగు వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ రెండు వికెట్లు సొంతం చేసుకున్నాడు.. హర్షిత్ రాణా ఒక వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ భారీ స్కోర్ చేయలేకపోయింది. భారత జట్టులో నితీష్ కుమార్ రెడ్డి (41), రిషబ్ పంత్ (37), కేఎల్ రాహుల్ (26) మాత్రమే రాణించారు. మిగతా ఆటగాళు దారుణంగా విఫలమయ్యారు. యశస్వి జైస్వాల్, దేవదత్ పడిక్కల్ 0 పరుగులకే అవుట్ అయ్యారు. విరాట్ కోహ్లీ అయిదు పరుగులకే పె విలియన్ చేరుకున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో హేజిల్ వుడ్ 4 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. మార్ష్, స్టార్క్, కమిన్స్ తలా రెండు వికెట్లు నేలకూల్చారు. అయితే టీమిండియా ఇన్నింగ్స్ సమయంలో కేఎల్ రాహుల్ అవుట్ అయిన తీరు నెట్టింట చర్చకు దారితీస్తోంది. అయితే అతడు అంపైర్ల చేతిలో బలయ్యాడని కొంతమంది అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. మిచెల్ స్టార్క్ బౌలింగ్లో రాహుల్ డిఫెన్స్ ఆడేందుకు ప్రయత్నించాడు. అయితే ఆ బంతి బ్యాట్ ను తగిలి వెళ్లిందని.. ఆస్ట్రేలియా ఆటగాళ్లు ఎంపైర్ కు అప్పీల్ చేశారు. అయితే ఫీల్డ్ ఎంపైర్ అవుట్ అని ప్రకటించలేదు.. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా జట్టు రివ్యూ కి వెళ్ళింది. థర్డ్ అంపైర్ స్నికో మీటర్ ను పరిశీలించాడు. అయితే ఆ బంతి బ్యాట్ సమీపం నుంచి వెళ్తున్న సమయంలో రాహుల్ ప్యాడ్ లకు బ్యాట్ తగిలింది. ఈ క్రమంలో స్నికో మీటర్ లో స్పైక్ కనిపించింది. బ్యాట్ కు బంతి తగిలినందు వల్ల అలా వచ్చిందా? బ్యాట్ ప్యాడ్ లకు తగిలినందువల్ల స్నికో అలా చూపించిందా? అనే విషయం ప్రేక్షకులను గందరగోళానికి గురిచేసింది. అయితే థర్డ్ అంపైర్ ఫ్రంట్ వ్యూ విధానంలో పరిశీలించారు. బంతి వస్తున్న దిశ లో డిఫ్లెక్షన్ చోటుచేసుకుందని.. అందువల్లే అవుట్ ఇచ్చాను అని ప్రకటించారు.. అయితే థర్డ్ అంపైర్ అలా అవుట్ ఇవ్వడంతో రాహుల్ ఆవేదనతో మైదానాన్ని వీడాడు. థర్డ్ అంపైర్ నిర్ణయం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశాడు. రోహిత్ శర్మ తొలి టెస్ట్ కి దూరమయ్యాడు. దీంతో అతడి స్థానంలో కేఎల్ రాహుల్ ఓపెనర్ గా వచ్చాడు. 74 బంతుల్లో అతడు 26 పరుగులు చేశాడు. థర్డ్ అంపైర్ కె.ఎల్ రాహుల్ ను అవుట్ ప్రకటించడంతో సీనియర్ ఆటగాళ్లు మండిపడుతున్నారు. థర్డ్ అంపైర్ నిర్లక్ష్యం వల్ల కేఎల్ రాహుల్ బలయాడని పేర్కొంటున్నారు. సంజయ్ అవుట్ అని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేవని సంజయ్ మంజ్రేకర్ వ్యాఖ్యానించాడు. థర్డ్ అంపైర్ చేతిలో రాహుల్ బలయ్యాడని.. అతడు దురదృష్టవంతుడిగా మారిపోయాడని వసీం వక్రం పేర్కొన్నాడు. ఇది అత్యంత హాస్యాస్పదమైన నిర్ణయం అని రాబిన్ ఊతప్ప అది అఖ్యానించాడు.. ఇది చెత్త నిర్ణయమని.. రాహుల్ అవుట్ అని చెప్పడానికి బలమైన కారణం లేదని.. అల్ట్రా ఎడ్జ్ లో థర్డ్ అంపైర్ చూస్తున్నప్పుడు టూ స్పైక్స్ కనిపించలేదా అని ఆకాష్ చోప్రా మండిపడ్డాడు.

## పాక్ కు టీమిండియా వెళ్లడంపై పభుత్వానిదే తుది నిర్ణయం

### భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్



పాకిస్తాన్, ఇండియా మధ్య క్రికెట్ సంబంధాలపై నిషేధాజ్ఞలు ఉన్నాయి అన్న విషయం తెలిసిందే. కొన్ని దశాబ్ద కాలానికి పైగానే ఈ నిషేధం కొనసాగుతూ ఉంది. అయితే ఈ బ్యాన్ కారణంగా భారత జట్టు పాకిస్తాన్ పర్యటనకు వెళ్లదు. పాకిస్తాన్ జట్టు భారత పర్యటనకు రాదు. ఇలా ఇరు జట్లు కూడా మ్యాచ్ ఆడాలంటే కేవలం ఐసీసీ టోర్నీలో మాత్రమే సాధ్యమవుతూ ఉంటుంది. అయితే గత కొంతకాలం నుంచి పెద్ద టోర్నమెంట్లు పాకిస్తాన్ వేదికగా జరుగు తున్నాయ్. గతంలో ఆసియా కప్ కూడా పాకిస్తాన్ లో జరగగా టీమిండియా.. అటు పాకిస్తాన్ వెళ్లేందుకు నిరాకరించింది దీంతో భారత జట్టు కోసం పాకిస్థాన్ లో జరగాల్సిన మ్యాచ్లను హైబ్రిడ్ పద్ధతిలో మరోచోట నిర్వహించడంతో భారత్ ఆసియా కప్ లో పాల్గొని మ్యాచ్లు ఆడింది. అయితే వచ్చే ఏడాది పాకిస్తాన్ అటు ఐసిసి టోర్నీ అయినా ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్యం ఇవ్వబోతుంది. కాగా ఛాంపియన్స్ ట్రోఫీ కోసం అటు భారత్, పాకిస్తాన్ వెళ్లడంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. తాము ఎట్టి పరిస్థితుల్లో పాకిస్తాన్ కు వెళ్లే అవకాశం లేదు అంటూ ఇప్పటికే టీమ్ ఇండియా తేల్చి చెప్పింది. ఈ క్రమంలోనే హైబ్రిడ్ పద్ధతిలో తాము ఆడే మ్యాచ్లను నిర్వహించాలి అంటూ స్పష్టం చేసింది. ఇక ఈ విషయంపై తీవ్రస్థాయిలోనే చర్చ జరుగుతూ ఉంది అన్న విషయం తెలిసిందే. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో భాగంగా భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ కి కూడా ఇలాంటి ప్రశ్న ఎదురయింది. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టును పాకిస్తాన్ కు పంపవద్దని కేంద్రం దీనిపై మీ అభిప్రాయం ఏంటి అంటూ కపిల్ దేవ్ ను మీడియా ప్రశ్నించింది. ఇక దీనిపై ఆయన ఆసక్తికర సమాధానం చెప్పాడు. నన్ను ఈ ప్రశ్న అడగడం కరెక్ట్ కాదు. దీనిపై మనలాంటి వాళ్ళు అభిప్రాయం కూడా చెప్పవద్దు. పూర్తిస్థాయి నిర్ణయం తీసుకునే బాధ్యత ప్రభుత్వానిదే. ఫైనల్ గా ప్రభుత్వం ఏది డిసైడ్ చేస్తే.. ఇక అదే చివరి నిర్ణయం అవుతుంది అంటూ కపిల్ దేవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

## తన విలువ రూ.8.5 కోట్లుగా ప్రకటించిన అశ్విన్

భారత వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్. ఐపీఎల్ మిడ్ వేలానికి రెండు రోజుల ముందు ఆయన స్వయంగా నిర్వహించిన మాక్ వేలంలో తనను సీఎస్కేకు విక్రయించుకున్నాడు. తన విలువను రూ.8.5 కోట్లుగా ప్రకటించాడు. దక్షిణాఫ్రికా ఆటగాడు మార్క్రమ్ను కేవలం రూ.2.5 కోట్లకు చౌకగా దక్కించుకున్నాడు. ఆశ్చర్యకరమైన సంఘటనలలో స్పిన్నర్ ఆర్ అశ్విన్ నిర్వహించిన ఐపీఎల్ మాక్ వేలం తనను తాను 8.5 కోట్ల రూపాయలకు సీఎస్కేకు విక్రయించింది. ఐదుసార్లు ఛాంపియన్లతో తన ఐపీఎల్ కెరీర్ను ప్రారంభించిన తమిళనాడు స్పిన్నర్, 2025 వేలానికి ముందు ఆర్ఆర్ అశ్విన్ను వదులుకుంది. దీంతో అశ్విన్ కొత్త జట్టు వెతుకుంటున్నాడు. ఈ క్రమంలో మాక్క వేలంలో సీ(ఎస్కేకు విక్రయించబడిన ఆటగాళ్లలో, ఐడెన్ మార్క్రామ్ రూ. 2.5 కోట్లకు, టి.నటరాజన్ రూ. 10 కోట్లకు విక్రయించబడిన కొన్ని ఆశ్చర్యకరమైన ఎంపికలు ఉన్నాయి.ఐపీఎల్ 2025 వేలంలో రూ. 2 కోట్ల బేస్ ప్రైస్కు రిజిస్టర్ చేసుకున్న రవిచంద్రన్ అశ్విన్, స్పిన్నర్ స్వయంగా నిర్వహించిన ఐపీఎల్ మాక్ వేలంలో రూ. 8.5 కోట్లకు సీఎస్కే చేత ఎంపికయ్యాడు. మరింత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, దక్షిణాఫ్రికాకు చెందిన ఐడెన్ మార్క్రామ్ వేలంలో అతను నమోదు చేసుకున్న ధర కంటే కేవలం రూ. 2.5 కోట్లకు 50 లక్షలు ఎక్కువ. రవీంద్ర జడేజా మరియు రుతురాజ్ గైక్వాడ్లతో సహా సీఎస్కే రిటైల్ ఆటగాళ్లు ఒక్కొక్కరు రూ. 18 కోట్లకు రిటైన్ చేయబడ్డారు, మాక్ వేలంలో సీఎస్కే రూ. 10 కోట్లకు టి.నటరాజన్ సేవలను కొనుగోలు చేసింది. పేసర్ గతంలో ఆర్ఆర్లో భాగంగా ఉండేవాడు.కానీ 2025లో కొత్త సీజన్కు ముందు విడుదల చేయబడ్డాడు. మాక్ వేలంలో సీఎస్కే బ్యాటర్ రాహుల్ త్రిపాఠిని రూ.8.5 కోట్లకు, మాజీ ఆటగాడు సామ్ కుర్రాన్ రూ.7.5 కోట్లకు, స్పిన్నర్ రాహుల్ చాహర్ రూ. 6.5 కోట్లకు ప్రధాన ఆటగాళ్లను చేర్చుకున్నారు. రైట్ టు మ్యాచ్ కార్డ్ను ఓపెనర్ డెవాన్ కాన్వే కోసం ఐదుసార్లు ఛాంపియన్గా ఉపయోగించారు, అతని సేవలను రూ. 5 కోట్లకు మాత్రమే పొందారు. అశ్విన్ నిర్వహించిన మాక్ వేలంలో సీఎస్కే అంతర్జాతీయ స్టార్లలో రొమారియో షెపర్డ్, విలియం ఓ'రూర్క్, షెర్ఫేన్ రూథర్ఫోర్డ్లతో సహా బలమైన బ్యాకప్లను పొందింది. భారతీయ ఆటగాళ్ల జాబితాలో యష్ ఠాకూర్, మాజీ సీఎస్కే స్టార్ రాజ్వర్ధన్ హంగ్రేకర్, అథర్వ తైదే, సుయాష్ ప్రభుదేశాయ్ ఉన్నారు, వీరంతా రూ. 2 కోట్ల కంటే తక్కువ ధరతో కొనుగోలు చేశారు.



# 150 పరుగులకే కుప్పకూలిన భారత్

## తొలిరోజు ఇన్నింగ్స్ లో 83 పరుగుల ఆధిక్యంలో భారత్



టీమిండియా కెప్టెన్, ఏస్ బౌలర్ బుమ్రా రెచ్చిపోవడంతో ఆస్ట్రేలియా బ్యాటర్లు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. స్వదేశంలో ఆడుతున్నప్పటికీ క్రీజ్ లో ఉండడానికే తిప్పలు పడ్డారు. అలెక్స్ క్యారీ (19లి) చేసిన పరుగులే టాప్ స్కోర్ అంటే.. ఆ జట్టు బ్యాటింగ్ ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చు. బుమ్రా ప్రారంభించి నిప్పులు జరిగే విధంగా బంతులు వేయడంతో ఆస్ట్రేలియా బ్యాటర్లు ఏ దశలోనూ కోలుకోలేదు. ఉస్మాన్ ఖవాజా (8), మెక్ స్వీని(10), స్టీవెన్ స్మిత్ (0), పాట్ కమిన్స్(3) వంటి ఆటగాళ్లు బుమ్రా దెబ్బకు పెవిలియన్ చేరుకున్నారు. మరో బౌలర్ మహమ్మద్ సిరాజ్ కూడా నిప్పులు చెరిగాడు. లబూసాగ్నే(2), మిచెల్ మార్ష్(6) వంటి ఆటగాళ్లను అవుట్ చేసి.. సత్తా చాటాడు. కొంతకాలంగా సరైన విధంగా బౌలింగ్ చేయలేకపోతున్న సిరాజ్.. ఈ మ్యాచ్లో మాత్రం అదరగొట్టాడు. యువ బౌలర్ హర్షిత్ రాణా తన ఆరంగేట్ర మ్యాచ్ లోనే అదరగొట్టాడు. ప్రమాదకరమైన ఆటగాడు హెడ్ (11) ను క్లీన్ బౌల్డ్ చేసి సంచలనం సృష్టించాడు. హెడ్ అవుట్ కావడంతో భారత జట్టులో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఇక తొలి రోజు ఆట నేపథ్యంలో భారత్ ఆస్ట్రేలియా పై 83 పరుగుల లీడ్ లో ఉంది. ఇక అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా ఆస్ట్రేలియా బౌలర్ల ముందు తలవంచింది. నితీష్ కుమార్ రెడ్డి (41), రిషబ్ పంత్ (37), కేఎల్ రాహుల్ (26) సత్తా చాటడంతో ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది. ఎన్నో ఆశలు పెట్టుకున్న యశస్వి జైస్వాల్ (0), విరాట్ కోహ్లీ (5), దేవదత్ పడిక్కల్(0) పూర్తిగా నిరాశపరిచారు. ఆస్ట్రేలియా బౌలర్లలో హేజిల్ వుడ్ నాలుగు వికెట్లు సొంతం చేసుకున్నాడు.. స్టార్క్, కమిన్స్, మార్ష్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. మైదానంపై తేమ ఉండడంతో.. దానిని ఆస్ట్రేలియా బౌలర్లు సద్వినియోగం చేసుకున్నారు. అద్భుతమైన బంతులు సంధిస్తూ భారత ఆటగాళ్లను విపరీతంగా ఇబ్బంది పెట్టారు. ఒకానొక సందర్భంలో భారత్ 100 పరుగులైనా చేయగలుగుతుందా? అనే సందేహం ఉన్న నేపథ్యంలో.. తెలుగు ఆటగాడు నితీష్ కుమార్ రెడ్డి సత్తా చాటాడు. హాఫ్ సెంచరీ చేయలేకపోయినప్పటికీ.. ఆస్ట్రేలియా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నాడు. అతడి ఎదురుదాడి వల్లే భారత్ 150 పరుగులైనా చేయగలిగింది. లేకుంటే 100 పరుగుల లోపే కుప్పకూలేది. అతడు ఆడిన ఇన్నింగ్సే భారత జట్టుకు ప్రధాన బలంగా మారింది. లేకపోతే పరిస్థితి మరింత అద్వానంగా ఉండేది. అదే జరిగితే టీమిండియా ఇబ్బంది పడాల్సి ఉండేది. కాగా రిషబ్ పంత్ రోడ్డు ప్రమాదం నుంచి కోలుకొని వచ్చిన తర్వాత సరికొత్త క్రికెట్ ఆడుతున్నాడు. అద్భుతమైన ఇన్నింగ్స్ ను నిర్మిస్తున్నాడు. వాటిని మూడంకెల స్కోర్ లు గా మలచలేకపోతున్నప్పటికీ.. ప్రత్యర్థి బౌలర్ల గుండెల్లో సింహ స్వప్నం లాగా మిగిలిపోతున్నాడు. ఇటీవల న్యూజిలాండ్ సిరీస్ లో.. ముంబై వేదికగా జరిగిన మూడవ టెస్ట్ మ్యాచ్ రెండవ ఇన్నింగ్స్ లో.. భారత జట్టును విజయ తీరం వద్దకు రిషబ్ పంత్ చేర్చాడు. తోటి ఆటగాళ్లు విఫలమవుతున్నప్పటికీ ఒంటి చేత్తో పోరాటం చేశాడు. ఆ పోరాటం భారత ఆటగాళ్లకే కాదు, న్యూజిలాండ్ ఆటగాళ్లకు కూడా నచ్చింది. అందువల్లే అతడు ఆడుతున్నప్పుడు అభినందించారు. ఫోర్లు కొడితే చప్పట్లు కొట్టారు. సిక్స్ లు కొడితే భుజం తట్టి కీర్తించారు.. అయితే అలాంటి ఆటనే పంత్ మరోసారి నిరూపించాడు. ఆస్ట్రేలియా వేదికగా ప్రదర్శించాడు. పంత్ బ్యాటింగ్ స్టైల్ చూసి ఆస్ట్రేలియా కెప్టెన్ కమిన్స్ సైతం ఆశ్చర్యపోయాడు. ఏం బ్యాటింగ్ అంటూ కితాబిచ్చాడు. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్ లో భారత జట్టు ముందుగా బ్యాటింగ్ చేసింది. వెంట వెంటనే వికెట్లను కోల్పోయింది. దీంతో రిషబ్ పంత్ మరొకసారి ఆపద్బాంధవుడి పాత్ర పోషించాల్సి వచ్చింది. ఈ క్రమంలో అతడు 78 బంతులు ఎదుర్కొని 37 పరుగులు చేశాడు. ఇందులో మూడు ఫోర్లు, ఒక సిక్సర్ ఉన్నాయి.. ముఖ్యంగా ఆస్ట్రేలియా కెప్టెన్ కమిన్స్ బౌలింగ్ లో పంత్ కొట్టిన సిక్సర్ టీమిండియా ఇన్నింగ్స్ కే హైలెట్ గా నిలిచింది. 42 ఓవర్లో కమిన్స్ తన చివరి బంతిని అవుట్ సైడ్ హాఫ్ స్టంప్ దిశగా వేశాడు. అయితే ఆ బంతి తనకు ఎడమవైపు రావడంతో.. వెనక్కి జరిగి డీప్ బ్యాక్ వర్డ్ స్క్వేర్ మీదుగా స్కూప్ షాట్ కొట్టాడు. అయితే ఆ బంతి అమాంతం గాల్లో లేచి బౌండరీ లైన్ దాటింది. సమయంలో తల బ్యాలెన్స్ ఆపుకోలేక పంత్ ముందుగా మోకాలి పై పడిపోయాడు. ఆ తర్వాత అమాంతం శరీరం మొత్తాన్ని కిందకి వాల్చాడు. అతడు కొట్టిన దెబ్బకు బంతి స్టాండ్స్ లో పడింది. దీంతో స్టేడియం మొత్తం నవ్వులు విరిసాయి. కామెంటేటర్లు సైతం ఆశ్చర్యపోయారు. " అద్భుతాన్ని మరోసారి ఆవిష్కరించాడు. ఇలా విచిత్రమైన గేమ్ ఆడటం పంత్ కు మాత్రమే సొంతం. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు అతడు దూకుడుగా ఆడతాడు. అందువల్లే అతడు అందరికీ నచ్చుతాడని" పంత్ ను కొనియాడారు. పంత్ కొట్టిన షాట్ చూసి ఆస్ట్రేలియా కెప్టెన్ కమిన్స్ సైతం ఆశ్చర్యపోయాడు.






# రష్మికతో ప్రేమలో పడ్డ విజయ్



## అసు విషయం చెప్పకనే చెప్పేసిన రౌడీబాయ్

రౌడీ బాయ్ 'విజయ్ దేవరకొండ' ఎట్టకేలకు రష్మికతో తన బంధాన్ని బయట పెట్టాడు. ఇటీవల రిలీజైన 'సాహిబా' సాంగ్ ప్రమోషన్స్ లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ కంపోజర్ జస్లీన్ రాయల్ తో పాటు హీరోయిన్ రాధికా మదన్ పాల్గొని విజయ్ లవ్ లైఫ్ సీక్రెట్స్ ని బయటపెట్టారు. దీంతో ఎట్టకేలకు రష్మిక, విజయ్ సంబంధం ఏంటో తెలిసిపోయింది అంటున్నారు ఫ్యాన్స్. ఇంతకీ విజయ్ ఏమన్నారంటే.. ÷ాలీవుడ్ సెన్సేషనల్ మ్యూజిక్ కంపోజర్ జస్లీన్ రాయల్ 'హీరియే హీరియే' సాంగ్ సక్సెస్ తర్వాత విజయ్ దేవరకొండ, రాధికా మదన్ కాంబినేషన్ లో 'సాహిబా' సాంగ్ రూపొందిచిన విషయం తెలిసిందే. ఈ సాంగ్ మంచి వ్యూస్ సంపాందించుకొని యూట్యూబ్ లో దూసుకుపోతున్న నేపథ్యంలో టీమ్ చిట్ చాట్ నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే టీమ్ విజయ్ ని లవ్ రిలేషన్షిప్ గురించి అడిగారు. విజయ్ ఆ ప్రశ్నలకి ఆసక్తికరమైన సమాధానాలు చెప్పారు. ఆయన మాట్లాడుతూ.. 'నేను నా కో స్టార్ ఒకరితో డేటింగ్ లో ఉన్నాను. నా వయసు 35, నేను ఒంటరిగా ఉంటానని మీరు ఎలా భావించారు. రొమాంటిక్ రిలేషన్షిప్ లోకి వెళ్లేముందే నేను ఆ వ్యక్తులతో క్లోజ్ గా ఫ్రెండ్షిప్ చేస్తాను. నేను ప్రత్యేకించి డేట్‌లకు వెళ్ళాను, ఎవరితోనైతే చాలా కాలం నుండి ఫ్రెండ్షిప్ ఉంటాదో వాళ్ళతోనే బయటకెళ్తాను. నాకు షరతులు లేని ప్రేమ కావాలి. నాకు ప్రేమించడం తెలుసు, ప్రేమను తీసుకోవడం తెలుసు' అన్నారు. అయితే ఇప్పటికే రశ్మికకి, విజయ్ కి మధ్యలో మంచి స్నేహం ఉంది. దీపావళి కూడా కలిసి సెలబ్రేట్ చేసుకున్నారు. దీంతో విజయ్, రష్మికతో రిలేషన్షిప్ లో ఉన్నట్లు ఫిక్స్ చేసేస్తున్నారు నెటిజన్లు.



## గేమ్ చేంజర్ నుంచి మెలోడి సాంగ్

రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా సినిమా 'గేమ్ ఛేంజర్' . కియారా అద్వానీ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 10న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇటీవల రిలీజైన టీజర్ సూపర్ రెస్పాన్స్ సాధించగా, విడుదలైన రెండు పాటలు చాట్ బస్టర్ లుగా నిలిచాయి. ఈ తరుణంలోనే మరో మెస్మరైజింగ్ సర్ప్రైజ్ ఇచ్చేందుకు మూవీ టీమ్ రెడీ అవుతుంది. అందరు భావిస్తునట్లే మూవీ టీమ్ సినిమా నుండి థర్డ్ సింగిల్ ని రిలీజ్ చేసేందుకు సిద్ధమవుతోంది. దీనిపై మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఆసక్తికర ట్వీట్ షేర్ చేశారు. ఈ సాంగ్ ని నవంబర్ 22న అనౌన్స్ చేయనుండగా, ప్రోమోని 25న, సాంగ్ ని 27న రిలీజ్ చేయనున్నారట. ఇక ఇదొక మెలోడీ సాంగ్ అని తమన్ కన్ఫామ్ చేశారు. రామ్ చరణ్ మూవీ నుండి ఒక మెలోడీ వచ్చి చాలా రోజులైంది. దీంతో శంకర్ డైరెక్షన్, తమన్ మ్యూజిక్, రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ ఈ కాంబినేషన్‌లో మెలోడీ అంటే మెగా ఫ్యాన్స్ చెవులు కోసుకుంటున్నారు. ఇక లిరిసిస్ట్ రామజోగయ్య శాస్త్రి ట్వీట్ చేస్తూ.. 'విని చాలా రోజులైంది. కానీ ఇంకా నా మనసులో మారు మ్రోగుతూనే ఉంది. విన్న వెంటనే నచ్చేసే మోలోడీ' అంటూ పోస్ట్ చేశారు. అలాగే తమన్ నుండి రాబోతున్న నెక్ట్స్ లెవల్ సాంగ్ గా చెప్పుకొచ్చారు. దీంతో చరణ్ అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది.




## మరో డిఫరెంట్ కథతో విశ్వక్‌సేన్




## మెకానిక్ రాకీతో మెప్పించే యత్నం

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ కెరీర్ బిగినింగ్ నుంచి కాస్త విభిన్నమైన కథలే ఎంచుకుంటున్నాడు. జయాపజయాలతో పని లేకుండా తనవంతుగా ఏదో ఒక కొత్త ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు. జనాల నోటిలో తన సినిమా ఉండేలా ప్రమోషన్స్ కూడా ప్లాన్ చేసుకుంటాడు. ఇటీవల ఆయన నుంచి వచ్చిన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' నిరుత్సాహ పరిచింది. ఈసారి ఎలాగైనా హిట్టు కొట్టాలనే తపనతో చేసిన చిత్రం 'మెకానిక్ రాకీ'. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం కూడా కొంత డిఫరెంట్‌గా ఉందని టాక్. రాకీ అంతంత మాత్రంగా చదివే ఓ కుర్రాడు. తండ్రి రామకృష్ణ(నరేష్)కు ఓ మెకానిక్ గ్యారేజీ కమ్ డ్రైవింగ్ స్కూల్ ఉంటుంది. చదువు మీద శ్రద్ధలేకపోవడంతో రాకీ కూడా తండ్రి నడిపే షెడ్ పని చేయాల్సి వస్తుంది. తను నడిపే డ్రైవింగ్ స్కూల్‌కి రాకీ స్నేహితుడు శేఖర్ చెల్లి ప్రియా (మీనాక్షి చౌదరి) మాయ (శ్రద్ధా శ్రీనాధ్) డ్రైవింగ్ నేర్చుకోవడానికి వస్తారు. రాకీ షెడ్డు ఉన్న స్థలంపై రంకి రెడ్డి (సునీల్) కన్ను పడుతుంది. తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి ఆ స్థలం కాజేయాలనుకొంటాడు. దాన్ని అడ్డుకోవాలంటే రాకీకి రూ.50 లక్షలు కావాలి. మరి ఆ రూ.50 లక్షలు ఎలా సంపాదించాడు? రాకీ స్నేహితుడు శేఖర్ ఎందుకు చనిపోయాడు? ఇన్సూరెన్స్ పేరుతో జరిగిన స్కామ్‌లో మాయ (శ్రద్ధా శ్రీనాథ్) పాత్ర ఏంటి? అన్నది తెరపైనే చూడాలి. ఇక ఆత్మహత్యతో సినిమా ప్రారంభమవుతుంది. చనిపోయింది ఎవరు.. ఏంటి అనేది చెప్పకుండా కాసేపు అంతా సీరియస్‌గా నడుస్తోంది. ఆ తదుపరి హీరో రాకీ కథలోకి ఫన్నీగా తీసుకెళ్లాడు దర్శకుడు. మొదటిభాగం అంతా రాకీ కాలేజ్, ప్రియాతో ప్రేమ, తండ్రితో తిట్లు.. గ్యారేజ్ గొడవ, దానిని కాపాడుకోవడానికి పడే పాట్లతో ఫస్టాఫ్ ముగుస్తుంది. అంతకు మించి ప్రథమార్ధంలో ఆసక్తికర అంశాలు లేదు. హీరోయిన్ మీనాక్షి చౌదరిని పిసినారిగా చూపించడం కాస్త ఫన్ క్రియేట్ చేసింది. దొంగ బ్యాగ్ కొట్టేసే సీన్ నవ్వులు పూయిస్తుంది. సెకండాఫ్ ప్రారంభంలో అసలు కథ మొదలవుతుంది. ఫస్టాఫ్ అంతా ఫన్ రైడ్‌తో లవ్‌స్టోరీలాగా నడిచిన కథ ఒక్కసారి టర్న్ అవుతుంది. లవ్ జానర్ అనుకున్న కథ క్రైమ్ జానర్‌లో సాగే థ్రిల్లర్‌గా మారిపోతుంది. మొదటి ట్విస్ట్‌తో కథ ఏంటి అనేది అర్థమవుతుంది. సెకండ్ ట్విస్ట్ ప్రేక్షకుడి ఊహకు అందనిదే. ఆ విషయంలో పాత్రల్ని ట్విస్ట్‌లకు అనువుగా వాడుకోవడం బాగుంది. ఫస్టాఫ్ సాగదీతగా సాగడంతో ద్వితీయార్థమే సినిమాకు బలంగా నిలిచింది. మధ్య తరగతి ఆశ, అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు చేసే మోసాలను ఇందులో చూపించారు. ఇన్సూరెన్స్ పేరుతో జరుగుతున్న సైబర్ క్రైం, ఆ మోసగాళ్ల ప్లాన్స్ ఎలా ఉంటాయనేది.. దానిలో ఎత్తులు, పైఎత్తులను బాగా డీల్ చేశారు. కొన్ని సన్నివేశాల్లో ఇలా కూడా జరుగుతుందా అనిపిస్తుంది. అయితే అక్కడక్కడ సహజత్వం లోపించింది. నటీనటుల పనితీరుకొస్తే.. విశ్వక్ ఎనర్జీ ఎనర్జీని దర్శకుడు బాగా వాడుకున్నాడు. సినిమా మొత్తం అతని చుట్టూ తిరుగుతుంది. తనదైన మాస్ స్టైల్‌ని చూపించాడు. మాస్ డైలాగులు తనదైన స్టైల్‌లో చెప్పి మెప్పించాడు. మీనాక్షి చౌదరి పద్ధతి గల పాత్రలో మెప్పించింది. ఆ పాత్రలతో పాటు శ్రద్ధా శ్రీనాథ్ చేసిన పాత్ర కూడా సినిమాకు కీలకం. గ్లామర్‌కు పరిమతం కాకుండా ఇద్దరి పాత్రలకు పాధాన్యం కల్పించారు. నరేష్ తన పాత్ర మేరకు నటించారు. వైవా హర్ష కొన్ని చోట్ల నవ్వించాడు. హర్షవర్ధన్ పాత్ర ఫర్వాలేదు. సునీల్‌ని మొదట్లో పెద్ద డాన్‌లా చూపించి పిల్లిని చేసేశారు. ఇక దర్శకుడు రవితేజకు ఇది తొలి సినిమా. రాసుకున్న కథ, తను చెప్పాలనుకున్నది కరెక్ట్‌గానే ఉన్నా.. అక్కడక్కడా తడబాటు కనిపించింది. తను పూర్తి సెకెండాఫ్ ట్విస్ట్‌ల మీదే ఆధారపడినట్లు అనిపించింది. ఫస్టాఫ్‌కు ఇంకాస్త వర్క్‌వుట్ చేసి ఎమోషన్స్ జోడించి ఉంటే బావుండేది. సెకండాఫ్‌ని డీల్ చేసిన పద్ధతి బాగుంది. పూర్తిగా ట్విస్టుల్ని నమ్ముకొన్న కథ కావడంతో ఆ ట్విస్ట్‌ల కోసం ఫస్టాఫ్ ఓపికగా చూడాలి.

## పుష్ప-2 విడుదలతో పూనకం

### విశాఖలో భారీ కటౌట్

### ఏర్పాటులో అభిమానులు

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ నటిస్తోన్న పాన్ ఇండియా సినిమా పుష్ప 2 ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. ఈయేడాది డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఏదో ఒక అప్‌డేట్‌తో నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో అరుదైన రికార్డును ఖాతాలో వేసుకోబోతుందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇంతకీ విషయమేంటంటే.. బన్నీ అభిమానులు వైజాగ్‌లోని సంగం శరత్ థియేటర్‌లో అల్లు అర్జున్ భారీ కటౌట్‌ను రెడీ చేస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం పెద్ద ఎత్తున కటౌట్‌ను నిర్మిస్తున్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అతిపెద్దది కావడం విశేషం. భారీ కటౌట్‌తో సరికొత్త రికార్డును ఖాతాలో వేసుకుంటుండగా.. ఆ కటౌట్‌ను చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అభిమానులు. సీక్వెల్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా సందడి చేయనుంది. ఈ చిత్రంలో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీకి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written